## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:260 | మంగళవారం ఏప్రిల్ 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కేసీఆర్.. నువ్వో..

## నేనో తేల్చుకుందాం: రేవంత్‌రెడ్డి





రైతు భరోసా: రెండో విడత రైతు భరోసా కింద రూ. 5,700 కోట్లకు పైగా నిధులను సీఎం విడుదల చేశారు. మిగిలిన రూ. 3,300 కోట్లను వచ్చే నెలలో జమ చేస్తామని ప్రకటించారు.

రుణమాఫీ: ఏడాదిలోపే రూ. 2 లక్షల రుణమాఫీ హామీని నెరవేర్చామని, ఇప్పటివరకు 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 22 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.

దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ అందించిన తొలి పార్టీ కాంగ్రెస్ అని, ప్రాజెక్టుల నిర్మాణం మరియు గిట్టుబాటు ధర చట్టం కాంగ్రెస్ ఘనతేనని పేర్కొన్నారు.

కాటారం: పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. " రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం.

2 లో

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ



2 లో

## ప్రజలకు నిజాలు తెలియకూడదనే కేసీఆర్ సమావేశం: రేవంత్‌రెడ్డి



2 లో

## ఎన్డీఎతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు
- తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు



2 లో

# జీవన్‌రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నా: కేసీఆర్

- జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేసీఆర్ ప్రకటించారు.
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తం పార్టీ బాధ్యతలను ఆయనే చూస్తారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆయనకు 'బ్రహ్మాండమైన పదవి' ఇస్తామని హామీ ఇచ్చారు.



జగిత్యాల: రాజకీయాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జీవన్‌రెడ్డి అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవిష్యత్ ప్రయోజనాల కోసం ఆయన బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. జగిత్యాలలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ కీలక ప్రకటన చేశారు. జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. భిన్న రాజకీయ వేదికల వల్ల వేర్వేరుగా పని చేశామని, వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ జీవన్‌రెడ్డి, తాను మంచి స్నేహితులమని చెప్పారు.

"జీవన్‌రెడ్డి, నేను కలిసి ఎంతో పని చేశాం. 40–45 ఏళ్లుగా మేం మంచి స్నేహితులం. నేను సీఎంగా ఉన్నప్పుడు కూడా నన్ను కలిసి ఒక బ్రిడ్జి అడిగారు. జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే ఇతర నియోజకవర్గాల్లో కూడా ప్రభావం ఉంటుందని సర్వేలు చెప్పాయి. ఆయన్ను పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నా. జీవన్‌రెడ్డి నిఖార్సైన నేత.. ఆయనకు పదవులు కొత్తకాదు. అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని ఆయనతో చెప్పాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తం పార్టీ బాధ్యతలు ఆయనే మోస్తారు.

పేజి 2లో ▶

## తితిదే డాలర్లకు అక్షయ తృతీయ డిమాండ్.. రూ.1.10 కోట్ల విలువైన కొనుగోళ్లు



తిరుమల: అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న తితిదే బంగారు, వెండి, రాగి డాలర్ల విక్రయ కేంద్రంలో భక్తులు భారీగా కొనుగోళ్లు జరిపారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు అక్షయ తృతీయ గడియలు ఉండటంతో భక్తులు వరుసకట్టారు. ఆదివారం రూ.70 లక్షలు, సోమవారం రూ.40 లక్షల విలువైన డాలర్లను కొనుగోలు చేశారు. గత సంవత్సరం దాదాపు రూ.90 లక్షల విలువైన డాలర్లను కొనుగోలు చేశారు. ఈ ఏడాది బంగారం ధరలు భారీగా పెరిగినా భక్తులు కొనుగోళ్లకు మొగ్గుచూపారు.

## కొల్లేరు సరిహద్దులపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ

అమరావతి: కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం సరిహద్దుల మార్పులపై కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధిని సుమారు 20,000 ఎకరాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు కొల్లేరు సరిహద్దుల హేతుబద్ధీకరణపై కేంద్ర సాధికార కమిటీకి లేఖ పంపింది.

2 లో

## ఆమె సహకారం, ఆప్యాయత వల్లే..: చంద్రబాబు



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు తన పుట్టిన రోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరితో కలిసి కేక్ కట్ చేశారు. "జీవితంలో మరో ఏడాది పూర్తి చేసుకుంటున్న వేళ.. ఎప్పటికీ అండగా నిలిచే జీవిత భాగస్వామితో కలిసి నా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటున్నా. ఆమె సహకారం, ఆప్యాయత వల్లే జీవితం మరింత అర్థవంతంగా మారుతోంది" అని చంద్రబాబు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ఫీజు గడువును 23 వరకు పొడిగించిన బోర్డు



తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన రెగ్యులర్ విద్యార్థులతో పాటు, ఫెయిలైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి ఈనెల 23 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

మొదటిపేజీ తరువాయి

ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్టాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమీషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్టాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి

సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి÷–తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని

కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌కు ఊపు వస్తోందన్నారు.జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతున్నారని.. మీటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం
## తొలి సంతకం దానిపైనే పెడతాం

- పంచాయతీలను నాశనం పట్టించారరు
- మున్సిపాలిటీలను మురికి కూపం చేశారు
- రిటైదర్డ్ ఉద్యోగులకు సొమ్ములు రావడం లేదు
- జగిత్యాల సభలో కెసిఆర్ ఘాటు విమర్శలు

గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సిపాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగున్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరున్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదని మండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

చల్లా రాజారత్నం

## విజయ్-సంగీతలో విడాకుల వ్యవహారం
# కేసు జూన్ 15కు వాయిదా వేసిన కోర్టు

మొదటిపేజీ తరువాయి

మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతినిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విజయ్ భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్ పై చెంగల్పట్టు కోర్టు విచారణను జూన్ 15కు వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమాణాలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విజయ్ – సంగీత జంట పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం చైన్నైలో ఇరువురి లాయర్లు కలిసి చర్చించినట్లు సమాచారం. విడిపోయేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అయితే సెటిల్ మెంట్ కింద ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించిన ఆస్తుల ఆధారంగా , తన ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం సుమారు రూ. 250 కోట్లు భరణం సంగీత కోరినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే విజయ్ మాత్రం సంగీతకు రూ. 35 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని సమచారం. కుమారుడు, కుమార్తె బాగోగులు తాను చూసుకుంటానని విజయ్ అన్నట్లు తెలుస్తోంది. అయితే విడాకుల వ్యవహారం కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోదని సమాచారం.

విజయ్ నుంచి విడాకుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో సంగీత పిటిషన్ దాఖలు చేశారు. అందులో ఆమె పేర్కొన్న అంశాలు కోలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపించారు. తనను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశారని, కనీస ఆర్థిక స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కదలికలపై ఆంక్షలు విధించారని, మాటలతో తీవ్రంగా కించపరిచారని ఆమె వాపోయారు. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. తన సొంత పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన విజయ్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. అయితే, సరిగ్గా ఎన్నికల ప్రచార సమయంలో ఈ విడాకుల వ్యవహారం తెరపైకి రావడం ఆయనకు ప్రతికూలంగా మారుతుందా అన్న చర్చ సాగుతోంది. మరి ఈ విడాకుల వ్యవహారం రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి మరి.

# పశ్చిమ బెంగాల్లో అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి

దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతంగా ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్లు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు. పశ్చిమబెంగాల్ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈసారి బీజేపీకి బాసటగా నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. 'భయాందోళనల మధ్య ఇక్కడి ప్రజలు కాలం నెట్టుకొస్తున్నారు. వారందరికీ ఒకటే చెప్పదలచుకున్నాను. ఈసారి మార్పు తప్పనిసరిగా రావాలి. బీజేపీకి మీరంతా అండగా నిలబడాలి' అని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి మోదీ స్థిరనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. 'ఇవాళ కాకపోతే, రేపు అది జరిగి తీరుతుంది' అని భరోసా ఇచ్చారు.పశ్చిమబెంగాల్‌లో బీజేపీ విజయావకాశాలపై రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని సీట్లు వస్తాయనేది చెప్పలేను కానీ, బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వచ్చితీరుతుందన్నారు. మూడింట రెండు వంతుల సీట్లు ఖాయమని చెప్పారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# బిఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్కరోజు విఐపి మాత్రమే

మొదటిపేజీ తరువాయి

ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ అంటూ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడిందని చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మునిగిపోయే పడవ అంటూ ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

# 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ

మొదటిపేజీ తరువాయి

నా ప్రజా జీవితంలో ఇది ఒక మలుపుగా భావిస్తున్నానని రెడ్డి తెలిపారు. మీ అందరి అండదండలతో ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చూపెట్టిన వివక్షతో బీఆర్ఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. నేనేదో ఆశించి పార్టీ మారలేదని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో పదవులు చూశానని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వీడాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంలోనే కేసీఆర్ తనను పార్టీలోకి ఆహ్వానించారని జీవన్ రెడ్డి తెలిపారు. కానీ క్రమశిక్ష కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్‌లోనే కొనసాగానని పేర్కొన్నారు. ఉద్యమ రథసారథిగా కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. అలాంటి వ్యక్తితో పనిచేసే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టిందని అన్నారు. కేసీఆర్ కల్యాణలక్ష్మి పేరుతో రూ. లక్ష ఆర్థిక సాయం చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. కానీ ఉన్న పథకాన్నే ఊడగొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. బోర్నపల్లి నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాను చేసిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కేసీఆర్ జగిత్యాలకు మెడికల్ కాలేజీ ఇచ్చారని తెలిపారు. వైద్య సేవలను విస్తరించారని పేర్కొన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. గిరిజనులకు రిజర్వేషన్లను కూడా పెంచారని అన్నారు.

## కావాలనే రేంవత్ సభకు పోటీ
## జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

మొదటిపేజీ తరువాయి

పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదని అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

# ఐటిసి ఉద్యోగికి అరుదైన అమెరికా డాక్టరేట్

- డా. తోకల రమేష్‌కు అమెరికా లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్.
- తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణలో - జానపద కళల పాత్ర - వాటి ప్రాముఖ్యత అనే అంశంపై పరిశోధనలు
- నిన్న మాస్టర్ తోకల రమేష్ - నేడు డాక్టర్ తోకల రమేష్
- గ్రామం నుంచి గ్లోబల్ కు -అంకిత సేవకు అరుదైన గౌరవం





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం ఏప్రిల్ 19 : మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఐటీసీ ఉద్యోగి డా. తోకల రమేష్ కు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వారి లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్( హోనోరిస్ కాసా)ను అందజేసింది.మహారాష్ట్ర పూణేలోని ఆలంది దేవచి పరివార్ బాంక్వెట్ హాల్ ప్రాంగణంలో నిన్న ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ గౌరవ పర్యవేక్షకులు, ప్రెసిడెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా డాక్టర్ శివదాస్ నారాయణ్ మహాజన్ , ఇండియన్ ఆర్మీ కెప్టెన్ సుమిత్ సేన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని డా. రమేష్‌ను సత్కరించి గౌరవ డాక్టరేట్ ను అందజేశారు . తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టరేట్ పొందిన నలుగురిలో డా. రమేష్ తోకల ఒకరు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణలో జానపద కళల పాత్ర అనే అంశంపై అతను చేసిన పరిశోధనలు,జానపద ప్రాచీన సాంప్రదాయ కళలను పరిరక్షించి, వారి చైతన్యవంతమైన రచనలతో వాటిని కాపాడి అభివృద్ధి పరచడంలో చేసిన కృషి, ఆయన గత 15 ఏళ్లుగా జానపద కళలు, సాంస్కృతిక సంప్రదాయాల సేవలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా ఈ సత్కారం లభించింది. తెలంగాణ జానపద వారసత్వానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే కోలాటం కళలో డా. రమేష్ చేసిన పరిశోధనలు, శిక్షణా కార్యకలాపాలు, ప్రచార కార్యక్రమాలు ప్రాంతీయ సంస్కృతిని భవిష్యత్ తరాలకు చేరువ చేసి, కొత్త ఊపిరి నింపాయి.తెలంగాణ జానపద కళలకు కొత్త వెలుగులు నింపుతూ, తెలంగాణ కోలాటం సాంప్రదాయాన్ని ,వాటి ఆవశ్యకతను రాబోవు తరాలకు అందించే విధంగా అడుగులు వేసిన తోకల రమేష్ ఇప్పుడు “డాక్టర్ రమేష్” గా మరింత గౌరవవంతమైన స్థాయికి ఎదిగారు. సాంప్రదాయ కళల్లో మమేకమై, ఆ కళలతోనే తన జీవన ప్రయాణాన్ని నిర్మించుకున్న రమేష్ , కళను కేవలం ప్రదర్శనగానే కాకుండా ఒక సాంస్కృతిక బాధ్యతగా భావించిన వ్యక్తి. ప్రాచీన జానపద కళలో ఆయన పరిశోధన, శిక్షణ, రంగస్థల ప్రదర్శనలు ఇవన్నీ తెలంగాణ జానపద వైభవాన్ని పునరుజ్జీవింపజేసాయి.

మండలంలోని మల్లెలమడుగు గ్రామీణ నేపథ్యంతో పెరిగిన రమేష్ , ఉద్యోగిగా సారపాక ఐటీసీలో పనిచేస్తూ కూడా కళా సేవలో ఎప్పుడూ ప్రముఖ పాత్ర పోషించేవారు. ఉద్యోగం – కళ – సామాజిక సేవల మధ్య సమతౌల్యాన్ని నెరవేర్చుతూ, కోలాటం సంప్రదాయాన్ని బాలల నుండి పెద్దల వరకు అందరికీ చేరువ చేయడంలో ఆయన పాత్ర అపారమైనది.సంస్కృతిని కేవలం చదవడం కాదు దానితో మమేకమై జీవించడం, కళను జీవింపచేయడం రమేష్ గారి విశిష్టత. ఆధునికీకరణ దెబ్బకు మసకబారుతున్న జానపద కళలకు, ఆయన చేసిన కృషి ఓ పునర్జన్మ వంటిదని యూనివర్సిటీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడం, సాంప్రదాయ కళారూపాలను డిజిటల్ దశకు తీసుకెళ్లేందుకు చేసిన కృషి సైతం విశేషమైనదని యూనివర్సిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. జానపద కళల సంరక్షణకు అంకితమైన ఈ పురస్కారం తెలంగాణ సాంస్కృతిక రంగానికే గర్వకారణంగా మారింది.ఇరవై ఏళ్ల అచంచల సేవకు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ కేవలం రమేష్ గారి విజయమే కాదు తెలంగాణ జానపద కళలకు, వాటిని ప్రేమించే ప్రతి కళాకారునికి ఒక ప్రేరణ.కళను కలగా కాకుండా జీవన తత్వంగా మార్చుకున్న వ్యక్తి ఇప్పుడు డాక్టర్ గా మారిన ఈ ప్రయాణం, భవిష్యత్ తరాల కళాభిమానులకు ఒక స్ఫూర్తిదాయక కథగా చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ సందర్భంగా ఐటీసీ ఉన్నతాధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, గ్రామస్తులు,శ్రేయోభిలాషులు డాక్టర్ రమేష్ కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తోకల రమేష్ మాట్లాడుతూ తన చిరకాల స్వప్నం డాక్టర్ చదవకపోయినా డాక్టర్ అని పిలిపించుకోవాలనే ఆశ నేటితో నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని ఈ నా ప్రయాణంలో సహకరించిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితీ శంకర్ కు, వెన్ను తట్టి ప్రోత్సహించిన కాకతీయ కళా సమితి కుటుంబ సభ్యులకు మరియు తన నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయటంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం -- తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్‌తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు:





భద్రాచలంలో నివాసముంటున్న జనగాం సుజల అనే ఒంటరి మహిళ తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, తనకు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారని, తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో తన కుమారుడు ప్రవీణ్ ప్రణీత్ భూషణ్ అర్హత సాధించలేదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల కారణంగా ఇద్దరు పిల్లలను చదివించే పరిస్థితి లేదని తెలుపుతూ,తన కుమారుడికి జిల్లాలోని ఏదైనా గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీఓకు పంపించారు.చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పల్లవి తాను ఇంటర్మీడియట్ వరకు చదివి, ఎంఫిహెచ్‌డబ్ల్యూ పూర్తి చేసి, ఏఎన్‌ఎం అప్రెంటిస్ కూడా పూర్తిచేశానని తెలిపారు . తనకు ఏదైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ విధానంలో ఏఎన్‌ఎం ఉద్యోగం కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పంపించారు.చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నివాసముంటున్న కొమరం భద్రయ్య (తండ్రి: వీరస్వామి) తమకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రంతో 4.14 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. అయితే హక్కు పత్రంలో తన ఫోటో స్థానంలో వేరే వ్యక్తి ఫోటో నమోదైందని, సమస్యను పరిష్కరించి సరిచేయాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి పంపించారు.పాల్వంచకు చెందిన మంగళగిరి నాగమ్మ (తండ్రి: బుచ్చమ్మ) తమకు సర్వే నెంబర్ 817/36లో భూమి ఉన్నదని, అయితే భూభారతి ఆన్‌లైన్‌లో అది నిషేధిత భూమిగా చూపబడుతోందని తెలిపారు. సమస్యను పరిష్కరించి నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ ధరణి అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ శివారులో నివాసముంటున్న గుగులోత్ రాందాస్ (తండ్రి: సోమ్లా) తమకు ఉన్న పట్టా భూమిలో చేపల చెరువు నిర్మాణం కోసం మత్స్యశాఖ పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం జిల్లా మత్స్యశాఖ అధికారికి పంపించారు.

# సుధనపల్లి గ్రామం స్ఫూర్తిదాయకంగా నిలవాలి.

**----- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20**

మహబూబాబాద్ జిల్లా

సిరోల్ మండలం సుధనపల్లి గ్రామంలో రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామ రక్షణ, గంజాయి నిర్మూలనతో యూవత శ్రేయస్సుకు ప్రతీకగా నిలిచిన “--మన ఊరు మన బాధ్యత”అర్రైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ ముఖ్య అతిధిగా , తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ , మరిపెడ సీఐ పవన్ కుమార్, సీరోల్ ఎస్.ఐ సంతోష్ పాల్గొని గ్రామ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమం ప్రారంభంలో సుధనపల్లి గ్రామ ప్రవేశం నుంచి గ్రామలోకి జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ స్వయంగా హెల్మెట్ ధరించి గ్రామ సర్పంచ్, ప్రజలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశాన్ని అందించారు.

అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మరిపెడ సీఐ పవన్ కుమార్ రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు గురించి యువతకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వీడియోలు, అవగాహన పాటలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ...సుధనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా మూడు కీలక తీర్మానాలను గ్రామం లో పాటిస్తునందుకు సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, గ్రామ భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.









కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న సహకారంతో 150 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం పై ఎస్పీ గ్రామ సర్పంచ్ ను అభినందించారు.సైకిల్ వినియోగదారులకు రేడియం స్టిక్కర్లు అందించారు.. గ్రామ యువతకు, స్కూల్ పిల్లలకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించారు.

గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం అందించిన వారికి 5000 రూపాయలు వరకు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించి ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించారు.

గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం చేసిన కృషిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను పాటిస్తూ సుధనపల్లిని సురక్షిత, ఆరోగ్యకర, మత్తుమందుల రహిత గ్రామంగా మార్చేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## పోషణ పక్వాడ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**





అశ్వాపురం మండలంలోని రైతు వేదికలో సోమవారం నాలుగు ముఖ్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమం: చిన్నారులు, గర్భిణీలు మరియు బాలింతల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు, ఎదుగుదల పర్యవేక్షణ, పోషకాహార సూచనలు అందించారు.

అంగనవాడి టీచర్లకు 75 స్మార్ట్ ఫోన్ల పంపిణీ: అంగనవాడి సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి 75 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. సాంకేతిక సదుపాయాల ద్వారా సమాచారాన్ని త్వరితగతిన నమోదు చేసి సేవలను మెరుగుపరచవచ్చని తెలిపారు.

శ్రీమంతాల కార్యక్రమం: గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుకలు నిర్వహించి, వారికి పోషకాహార కిట్లు అందజేశారు. తల్లి మరియు శిశు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఆరు నెలల లోపు బాలికలకు పుట్టినరోజు వేడుకలు: బాలికల పుట్టినరోజులను ఆనందంగా జరుపుతూ, వారికి ఆశీర్వాదాలు అందించి అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. సమాజంలో ఆడపిల్లల ప్రాధాన్యతను చాటి చెప్పారు. ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- అభివృద్ధి చెందిన సమాజం లక్ష్యంగా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీవో రేవతి, ఏ డబ్ల్యుటి శారద, దేవ కుమారి, ఎంపీడీవో, ఎమ్మార్వో, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలం చుక్కాలబోడు గ్రామపంచాయతి స్థానిక రైతు వేదికలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ గర్భిణీ సోదరీమణులకు శ్రీమంతం కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై టేకులపల్లి మండలంలోని అంగన్వాడీ టీచర్లు అందరికీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసి గర్భిణీ సోదరిమణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్ నాయకులు ఇది గణేష్ స్థానిక సర్పంచులు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం**





**జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**

మణుగూరు మండలం పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారు ఆడపు సరిత కు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహ నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూజా కార్యక్రమంలో పాల్గొని, సరిత కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేయాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ , సీఐ నాగబాబు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , శివ సైదులు , యస్ గణేష్ రెడ్డి , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి , కురం రవి , సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన కైరత్ పాషా తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా మార్చి పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సాయిని శ్రీనివాస్ తనకు హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో గల భూమి వివరాలను భూ భారతి పోర్టల్ లో నవీకరించి పట్టా పాస్ పుస్తకం



మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి సాయికుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు విక్రయించారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గుండా రవీందర్ తల్లితండ్రుల పోషణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి అయినా తన కుమారుని నుండి ప్రతినెల నగదు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు



అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్త మాధవి, కొత్త కిరణ్ మానసిక దివ్యాంగులు అయిన తమకు పెన్షన్ ఇప్పించాలని వేరువేరుగా కోరుతూ అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ కు చెందిన లింగన్నపేట సత్యనారాయణ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి రాయలింగు తనకు గల భూమి ప్రభుత్వ రికార్డులలో తప్పిపోయినదని, నమోదు చేసి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాకుసుమం వెంకట్రాం నర్సయ్య సేవలు చిరస్మరణీయం: మాజీ ఎంపీపీ వెంకట స్వామి

**40 ఏళ్ల అక్షర యజ్ఞం.. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి - సమ్మిగౌడ్**

**గురువంటే చీకటి వెంకట్రాం నర్సయ్యే: మండల గౌడ సంగం నాయకులు ..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లో అక్షరమే ఆయుధంగా, విద్యాబోధనే శ్వాసగా నాలుగు దశాబ్దాల పాటు విద్యాక్షేత్రంలో అలుపెరగని సేవలు అందించిన విద్యావేత్త, అజాతశత్రువు చీకటి వెంకట్రాం నర్సయ్య (జీవశాస్త్ర ఉపాధ్యాయులు)కు కేసముద్రం మండల గౌడ సంఘం నాయకులు సోమవారం కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన సభ'లో ఆయనను శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు.

ఈ సభలో మాజీ మండల అధ్యక్షులు శ్రీ పెరంబూదురు వెంకటస్వామి గారు,గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు మాట్లాడుతూ ..."చీకటి వెంకట్రాం నర్సన్న చీకటిని చీల్చి వెలుగును ప్రసాదించేవాడే గురువు..అలాంటి పేరును సార్థకం చేసుకుంటూ, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన మహోన్నత వ్యక్తి చీకటి వెంకట్రాం నర్సయ్య.40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఆయన కేవలం పాఠాలు చెప్పలేదు, క్రమశిక్షణతో కూడిన పౌరులను తీర్చిదిద్దారు. 'గురుదేవోభవ' అనే మాటకు ఆయన ఒక నిలువెత్తు



నిదర్శనం. వృత్తి పట్ల ఆయన చూపిన నిబద్ధత, విద్యార్థుల పట్ల చూపిన వాత్సల్యం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం. ఆయన పదవీ విరమణ పొందుతున్నారంటే అది కేవలం విద్యా రంగానికి ఒక సాంకేతిక విరమణ మాత్రమే, కానీ మన హృదయాల నుండి, సమాజ సేవ నుండి ఆయనకు ఎన్నటికీ విరమణ లేదు. నర్సయ్య తన శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను. సమాజ హితం కోసం ఆయన సలహాలు మాకు ఎప్పుడూ దిశానిర్దేశం కావాలి." అని అన్నారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకన్న గౌడ్,అల్లం వెంకన్న,వెంకన్న ముదిరాజ్,కేసముద్రం గ్రామీణ మాజీ సర్పంచ్ మరియు కేజీఎస్ఎస్ అధ్యక్షులు రడం వెంకన్న గౌడ్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ దయాకర్ గౌడ్, ప్రముఖ విద్యావేత్త మోడెం రవీందర్ గౌడ్, కేజీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి వేలాద్రి గౌడ్, పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొని నర్సయ్యను ఘనంగా సన్మానించి, వారి సేవలను వేనోళ్ల కొనియాడారు..

# రాష్ట్రీయ గోర్ సేన జిల్లా అధ్యక్షుల బాధ్యత స్వీకారోత్సవం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20**

మహబూబాబాద్ జిల్లా

హైదరాబాద్ లోని బండ్లగూడ లో రాష్ట్రీయ గోర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ధనావత్ రాందాస్ నాయక్, అధ్యక్షతన వహించి రాష్ట్రీయ గోర్ సేన జిల్లా మండల స్థాయి లో బాధ్యత స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ గోర్ సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్" దేగావత్ బాలా సాహెబ్ రాథోడ్ చేతుల మీదుగాగూడూరు మండలం గ్రామం అప్పరాజుపల్లి ఆక్యతండ కు చెందిన బానోత్ సురేష్ నాయక్ మానుకోట జిల్లా అధ్యక్షులు గా నియామకం అయ్యారు మానుకోట మండలం చిన్న కిష్టాపురం గ్రామానికి కు చెందిన బానోత్ చందు



నాయక్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు గా నియామకం

అయ్యారు గూడూరు మండలం గుండెంగా గ్రామానికి చెందిన భూక్యా రవిసింగ్ నాయక్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకం అయ్యారుఅలాగే ఆయా మండల జిల్లా అధ్యక్షుల నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు డాక్టర్ బాలాసాహెబ్ రాథోడ్ మాట్లాడుతూ,,, గోర్ బంజారా జాతి ప్రస్తుత తరుణంలో ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా రాజకీయంగా వెనకబడి ఉన్న గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అలాగే నేటి ఈ ఆధునిక కాలంలో గోర్ బంజారా సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని జాతీయ స్థాయిలో గోర్ బోలి భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడానికి గోర్ బంజారా జాతి ఐక్యతకు రాష్ట్రీయ గోర్ సేన నాయకులు ముందు వరసలో ఉండి పోరాడాలని సూచించారు.

# పినపాక నియోజకవర్గంలో నిరంతర విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఎండాకాలంలో లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాలివానల వల్ల చెట్లు విరిగి పడటం లేదా విద్యుత్ వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురైతే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.విద్యుత్ లైన్ల నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు ఉదయం 10 గంటలలోపే పూర్తి చేయాలని స్పష్టం



చేశారు. తీవ్ర ఎండల కారణంగా మధ్యాహ్నం వేళల్లో విద్యుత్ నిలిపివేస్తే వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడే అవకాశముందని, అందుకే పనుల సమయాన్ని అనుకూలంగా మార్చుకోవాలని అధికారులకు ఆదేశించారు.

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఏఈలు, ఏడీఈలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డి.ఈ. జీవన్ కుమార్, ఏ.డి.ఈ. ఉమామహేశ్వరరావు, ఏ.డి.ఈ. లారెన్స్ మరియు వివిధ మండలాల ఏ.ఈలు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం



చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మోప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల



మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మోప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. వంటశాల, సామాగ్రి నిల్వ గదిని పరిశీలించి ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలల వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణలో సంక్షేమవారం పకడ్బందీగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి సంక్షేమవారం కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ సంక్షేమ వారంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను వంటశాల, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ సమర్థవంతంగా అమలు



చేయాలని తెలిపారు. వంటశాలను పరిశీలించి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి శుభ్రతతో పాటు పోషక విలువలు కలిగేలా ఆహారాన్ని సిద్ధం చేయాలని, పరిసరాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై జిల్లా విద్యాశాఖాధికారి, సహాయ ఇంజినీర్ తో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత



ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి చదువు, వసతి, ఆహారం వంటి అంశాలపై వివరాలు తెలుసుకుని ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ వారం ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి పద్మజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం అడక్ కమిటీ ఏర్పాటు

**చింతపల్లి, ఏప్రిల్ 20: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల స్థాయి అడక్ (ఉణాజ) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి వింజమూరు కృష్ణ మాదిగ, ఎర్ర జగన్ మాదిగ, ఎలిమినేటి నరసింహ మాదిగ, ఆరకంటి యాదయ్య మాదిగ, మాసని పెద్దయ్య మాదిగలు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా అడక్ కమిటీ చైర్మన్గా బావుండ్లపల్లి చెన్నయ్యను ఎంపిక చేయగా, కో-చైర్మన్లుగా ఎర్ర కిరణ్, గాలి ప్రకాష్లను నియమించారు. కమిటీ సభ్యులుగా పేర్ల జంగయ్య, కడమంచి శ్రీను, కొడిదుటి జంగయ్య, చెట్టిపల్లి చిరంజీవి, కంబాలపల్లి శేఖర్, శెట్టిపల్లి రవీందర్, గార్లపాటి వెంకటయ్య, పోలే లాలయ్య,




కురుమేటి వెంకటరమణ, ఆరేకంటి యాదగిరి, ఆరేకంటి మైసయ్య, ఆరేకంటి రాధాకృష్ణ, గోవింద్, రవి, ఎస్కే సలీం, నల్లవెల్లి సైదులు, బాల్ సింగ్, ఎల్లంకి అశోక్, ఏర్పుల దావలయ్య, గువ్వల శ్రీనివాస్, రెడ్డి యాదయ్య, యాదవ్ బండి సైదులు, గోవింద గిరి, కడారి శీను, గుణమోని ఐలయ్య, కొలుకులపల్లి హరికృష్ణ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం పూర్తిస్థాయి కమిటీని మే 1వ తేదీన ఎన్నుకోవాలని నిర్ణయించారు. యువత సామాజిక అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్ల శంకర్, కందుల నాగయ్య, సిద్ధ సాయికుమార్, నల్ల ప్రసాద్, ఊరే భాస్కర్, దుబ్బ నరసింహ, కందుకూరు శంకర్, పుష్పాక సీనయ్య, భరత్ మాసాని, పవన్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడాలమ్మ--బీరప్ప పట్నాల మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 20**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ కుర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడాలమ్మ బీరప్ప పట్నాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు గ్రామ ప్రజలతో కలిసి దేవతలకు పూజలు సమర్పించి ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు



ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సర్పంచులు వంకాయల గౌతమి బొజ్జ మల్లేశం స్వామి గ్రామ శాఖ అధ్యక్షులు బెదిరే దేవయ్య సీనియర్ నాయకులు వంశీ రావు గోపు పరశురాములు శివతేజ భూమ్ రెడ్డి ప్రసాద్ శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి శంకర్ కార్యకర్తలు గ్రామ పెద్దలు సంఘ సభ్యులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ::

**పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత**

మహాబాబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్.20

మహాబాబాబాద్, జిల్లా లో ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటించేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ 9441471624 నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.

రాష్ట్రంలో, జిల్లాలో ప్రస్తుత కాలంలో ఉష్ణోగ్రతలు అధికం గా నమోదు అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, “వడదెబ్బకు” గురయ్యే అవకాశం కలదని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత అన్నారు.

సోమవారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారి మాట్లాడుతూ వడ దెబ్బకు గురైనప్పుడు శరీరంలోని లవణాలు నిర్జలీకరణ స్థితి ఏర్పడి నీరసం, తలనొప్పి, వాంతులు, నాలుక ఎండిపోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.

జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని అన్నారు. సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను



సంప్రదించాలని ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదని తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, మత్తు పానీయాలు తీసుకోరాదని, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 11 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఓ ఆర్ యెస్ ద్రావణం ను ఒక లీటర్ పరిమాణం గల శుబ్రమైన పాత్రను తీసుకొని ఒక లీటర్ పరిశుబ్రమైన నీటితో ఒక ఓ ఆర్ యెస్ పాకెట్ ను



పూర్తిగా కలిపి తయారు చేసే విధానాన్ని సమావేశం లో ప్రత్యక్షం గా చేసి చూపించడం జరిగింది.

ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం,ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవని అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని అన్నారు.

పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని దీని కొరకు జిల్లా ప్రజలు ఎటువంటి వివరాలకైనా 9441471624 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమశీలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ లు కేవిఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సుపెర్వైజర్ పుష్పలతా, రాజేందర్, అశ్విని, అరుణ,ఆరోగ్య కార్యకర్తలు, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మొన్నటి వరకు టేకుర్తి పాఠశాల స్థలం కబ్జా

**నేడు మతాలకు నిలయంగా మారిన టేకుర్తి పాఠశాల**

**నాకేం తెలవదు అంటున్న టేకుర్తి గ్రామ సర్పంచి తోడేటి శ్రీనివాస్**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 ఏప్రిల్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి పాఠశాల మొన్నటి వరకు స్థలం కబ్జా చేసి గుడి నిర్మించిన వ్యక్తులపై పోలీస్ శాఖ కేసులు నమోదు చేసినప్పటికినీ పాఠశాల ప్రాంగణంలో ఇంకా మతాలను ప్రోత్సహించడం విశేషంగా మారింది. టేకుర్తి గ్రామ సర్పంచి తోడేటి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, మండల విద్యాశాఖ అధికారి రాములు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల పని వేళలో విద్యార్థుల దృష్టిని మతాల వైపు మళ్లించే విధంగా పాఠశాల వాతావరణం నెలకొనడంతో గ్రామంలో, ఇల్లందకుంట మండలంలో, హుజురాబాద్ నియోజకవర్గం లో చర్చినీయాంశంగా మారింది. నిబంధనల ప్రకారం పాఠశాల ప్రాంగణంలో మతాల ప్రస్తావన తీయకుండా ఉండాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉన్నారని పలువురు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. టేకుర్తి గ్రామ సర్పంచి తోడేటి శ్రీనివాస్



నాకేం తెలువదు అంటూ చేతులెత్తేయడం విడ్డూరంగా ఉంది. పోలీస్ శాఖ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు టీవీ సీరియల్స్ చూస్తూ ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ దాటవేసే ధోరణి కనబరచడం గమనార్హం. తక్షణమే జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) జిల్లా విద్యాశాఖ అధికారి జోక్యం చేసుకొని పాఠశాల స్థలం కబ్జా నుండి కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిద్రావస్థలో
టేకుర్తి గ్రామ సర్పంచి
ఎవీ- టేకుర్తి
వీజూ- ఇల్లందకుంట
పోలీస్ శాఖ
పంచాయతీ కార్యదర్శి

# మహా హక్కులను మేమే సాధించుకుంటాం

**తెలంగాణ రాష్ట్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నూరి విజయలక్ష్మి**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్రం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మేమంతా ఒకటే మా హక్కుల మేము సాధించుకోవడానికి ముందుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తూ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మహబూబాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి చేతులమీదుగా నూతన కమిటీ ఎన్నిక భోజన పెళ్లి గోవిందమ్మ టౌన్ ఉపాధ్యక్షురాలు గా నియమితులయ్యారు జిల్లా ఆర్గనహర్ సెక్రెటరీగా నక్క శిరీష నియమితులయ్యారు టౌన్ కార్యదర్శిగా నక్క సంధ్య నియమితులయ్యారు బీసీ మహిళలకు పెద్ద మొత్తంగా అన్యాయం జరుగుతున్న తరుణంలో



మేమంతా ఒకటే మా హక్కును మేము సాధించుకుంటామని తోటి మహిళతో సహకరిస్తూ ముందుకు వెళదామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం మాకు బీసీ మహిళ కోట మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ మహబూబాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అశ్వాపురం మండలంలో ఇసుక కొరతతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండలం: మండలంలో ఇసుక కొరత వేధిస్తోంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక అవసరాలకు సరిపడా ఇసుక అందుబాటులో లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఏనిక రవిబాబు మీడియాతో మాట్లాడుతూ, మండలంలో ఇసుక కొరత రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇసుక కోసం తిరుగుతున్నప్పటికీ, ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేసే అవకాశం లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోందని తెలిపారు.

లి పర్మిషన్ల పేరుతో ఆలస్యం -- ప్రజల ఆగ్రహం.

ఇసుక సరఫరాకు సంబంధించి మండల అధికారులను సంప్రదించగా, కలెక్టర్ నుంచి అనుమతి తీసుకురావాలని సూచిస్తున్నారని రవి తెలిపారు. అయితే, ఆ ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉండటంతో ప్రజలకు తక్షణ ఉపశమనం లభించడం లేదని విమర్శించారు.

ౖఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నెమ్మదించాయి..

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక లేకపోవడంతో ఇళ్ల నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందించాలని ఆదేశాలు ఇచ్చినా, స్థానిక అధికారులు అమలు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

లి బ్లాక్ మార్కెట్ వైపు ప్రజల మొగ్గు.

ఇసుక అందుబాటులో లేకపోవడంతో ప్రజలు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని రవి పేర్కొన్నారు. ఇదే సమయంలో “మన ఇసుక వాహనం” కూడా అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది. పంచాయతీ తీర్మానం అమలు చేయడంలో నిర్లక్ష్యం గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా స్థానిక అవసరాలకు ఇసుకను తేవడానికి అవకాశం ఉన్నప్పటికీ, ఆ విధానాన్ని కూడా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ప్రజల అవసరాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన ఉంటుందని కానీ స్థానికంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు స్థానిక సమస్యలపై అవగాహన లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధుల చేసే విజ్ఞప్తులకు, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అశ్వాపురం మండల అధికారులు అవకాశం కల్పించాలని మాజీ ఎంపిటిసి ఏనిక రవిబాబు సూచించారు.

లి అధికారులకు విజ్ఞప్తి:

మండలంలో ఉన్న రెండు ఇసుక ర్యాంపుల ద్వారా ట్రాక్టర్ల ద్వారా ఇసుక సరఫరా చేసే విధంగా అనుమతులు ఇవ్వాలని, లేకపోతే పంచాయతీ తీర్మానం ద్వారా అయినా ప్రజలకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని రవి డిమాండ్ చేశారు. అలాగే, స్థానిక శాసనసభ్యులు కూడా ఈ సమస్యపై స్పందించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. అధికారులు చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, స్థానిక ప్రజల ఇసుక అవసరాలను తీర్చే విధంగా చర్యలు తీసుకొని ట్రాక్టర్ ద్వారా ఇసుక సరఫరా అయ్యే విధంగా అనుమతులు మంజూరు చేయాలని మాజీ ఎంపీటీసీ ఏనిక రవిబాబు ప్రభుత్వాన్ని కోరారు.

# అక్రమ మట్టితోలకాలపై అధికారుల మౌనం దేనికి ....? : సామాజిక కార్యకర్త ,న్యాయవాది కర్నే రవి.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20.

**- మైనర్ బాలుడి కి లైసెన్స్ నిల్... పర్మిషన్ ఫుల్...అక్రమ తవ్వకాలపై తాసిల్దార్ మౌనం...?**

మణుగూరు మండలంలో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు అదుపు తప్పుతున్నాయి. నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కళ్లెదుటే రోజురోజుకు పెరుగుతున్న ఈ దందాపై ఎలాంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.

ముత్యాలమ్మ పంచాయతీ పరిధిలో సోమవారం బహిరంగంగా మట్టి తవ్వకాలు జరుగుతుండగా, గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేట్ గార్డెన్ పేరుతో భారీగా మట్టి తరలింపు సాగుతున్నట్లు సమాచారం. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ తవ్వకాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఈ అంశంపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మాట్లాడుతూ మండలంలో ఎక్కడ చూసినా జెసిబిలు, ట్రాక్టర్లతో అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులకు సమాచారం ఇవ్వడానికి



ఫోన్ చేస్తే కూడా స్పందించని పరిస్థితి నెలకొంది. ఇది అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం” అని తీవ్రంగా విమర్శించారు.లైసెన్స్ లేకుండా మైనర్ బాలుడితో వాహనాలు నడిపించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు బహిరంగంగానే కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో జెసిబి, ట్రాక్టర్ యజమానుల నుంచి “ప్రత్యేక బహుమతులు” తీసుకుంటున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం వల్ల అక్రమ తవ్వకాలపై పూర్తిగా నియంత్రణ కోల్పోయిన పరిస్థితి నెలకొంది. ఈ వ్యవహారంపై త్వరలోనే భద్రాచలం సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేయనున్నట్లు కర్నే రవి తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొల్చారం మండలంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన...

**- వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 20( జన సముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని వరిగుంతం,రంగంపేట,పైతర, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం, సంగాయిపేటలో మంజీరా వ్యవసాయ ఉత్పత్తి దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూమి పూజ..


పైతరలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు. కోనాపూర్ లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వాతావరణం లో మార్పుల వల్ల రైతులు పండించిన పంటలను కాపాడుకోవాలని సూచించారు.

**- పాల్గొన్న ప్రజా ప్రతినిధులు...**

ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యబ్బన్నగారి రవితేజ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, సర్పంచులు మోత్కు నిర్మల మల్లేశం, అరిగే, స్వర్ణలత విజయ్ కుమార్, దొడ్ల ఆంజనేయులు, పుర్ర కాంతమ్మ



ప్రభాకర్, కమ్లి మోహన్ సింగ్, పుట్లగళ్ళ యోహాన్, వినోద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఆరిగె రమేష్ కుమార్, మాజీ జడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్లు, తుంకులపల్లి మురళీధర్ రావు, చిట్కుల సురేష్, ఆరే రవీందర్, ఆరట్ల సుధాకర్, రంగంపేట్ సీఈఓ నవీన్, వరిగుంత సీఈవో చిన్నారపు రాములు, మాజీ వైస్ చైర్మన్ చిన్నారాపు ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో భక్తుల హుండీ చోరీ

మొగల్తూరు ఏప్రిల్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మోడీ గ్రామ సెంటర్లో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నందు భక్తుల హుండీ ఆదివారం అర్ధరాత్రి చోరీకి గురైంది. సోమవారం ఉదయం ఆలయ నిర్వహణ కమిటీ వారు అత్యవసర సమావేశం భక్తుల హుండీ చోరీ సంఘటనపై మొగల్తూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును




పురస్కరించుకుని మొగల్తూరు పోలీసులు వారు సోమవారం ఉదయం హుటా హుటిన ఆలయానికి చేరుకుని అక్కడ స్థానికుల వద్ద వివరాలు సేకరించారు. కాళీ భక్తుల హుండీని పంట కాలవలో పడవేసిన దృశ్యాన్ని పోలీసులు దృష్టికి స్థానికులుతీసుకువెళ్లారు. భక్తుల హుండీ చోరీకి గురైన సంఘటన ఆలయం నందు గల సీసీ ఫుటేజ్ లో భక్తుల హుండీ చోరీ జరుపుతున్న దృశ్యం పూర్తిగా నమోదైనట్లు విశ్వాసనికి సమాచారం. ఈ చోరీకి ముగ్గురు వ్యక్తులు కలిసి పాల్పడినట్లు సమాచారం. మొగల్తూరు పోలీసులు ఈ చోరీ సంఘటనపై వెంటనే చేదించి నిందితులను త్వరగా అరెస్టు చేసి శిక్షించేలా చూడాలని వినాయక ఆలయ భక్తులు మరియు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# నిలిచిపోయిన లారీ యార్డ్ పనులు,

**జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సివిల్ విభాగం అధికారుల నిర్లక్ష్యం,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20:



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ దేశంలోనే అనేక అవార్డులు సొంతం చేసుకుంటూ, సింగరేణి సంస్థకు లాభాలు తీసుకు వస్తున్న తరుణంలో, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల తీరుతో పవర్ ప్లాంట్ కు వివిధ వచ్చే లారీ డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గత కొంతకాలం పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద జాతీయ రహదారిని ఆనుకుని నిర్మించ తలపెట్టిన లారీ యార్డ్ పనులు నిలిచిపోయాయి, వెంటనే సింగరేణి అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయాలని లారీ డ్రైవర్లు కోరుతున్నారు

# ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:

ఇంటర్ ఫలితాలలో జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఆర్.ఎల్.సి. ఆసిఫాబాద్,మంచిర్యాల జిల్లా షగుఫ్తా ఫిర్దౌస్ లతో కలిసి మైనారిటీ విద్యాసంస్థల విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మైనారిటీ పాఠశాల, కళాశాలలలో 2025-26 సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులలో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోనే 2వ స్థానంలో మైనార్టీ విద్యార్థులు నిలువడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంలో అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ తహరుద్దీన్, అకాడమిక్ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల ప్రిన్సిపల్ సంధ్యా, బెల్లంపల్లి ప్రిన్సిపల్ యం.డి.నీలు తదితరులు పాల్గొన్నారు.





# కుల వివక్ష నిర్మూలనకై బసవేశ్వర చేసిన కృషి చిరస్మరణీయం,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026:**





కుల వివక్ష నిర్మూలన కొరకు బసవేశ్వర చేసిన కృషి చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వర జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, శ్రామికుల గౌరవం, కుల వివక్ష నిర్మూలన, నైతిక విలువల ప్రోత్సాహం కోసం బసవేశ్వర చేసిన కృషి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. బసవేశ్వర అందించిన బోధనలు, వచనాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. బసవేశ్వర ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న ధరిత్రి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రన్యూస్ సిరిపురం మధుకర్ ఏప్రిల్ 20, 2026: మంచిర్యాల జిల్లాలో ఈనెల 22వ తేదీన ధరిత్రీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి ధరిత్రి దినోత్సవం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలలలో నిర్వహించనున్న దరిత్రి దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా మంచిర్యాల జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిజ్ఞాస సంచార ప్రయోగశాల, జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఈ నెల 27 నుండి మే 8వ తేదీ వరకు నిర్వహించనున్న వేసవి శిబిరం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రతి రోజు ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరంలో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించేలా విషయ నిపుణులతో కృత్యాధార బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ , ప్రణాళిక సమన్వయకర్త భరత్ కుమార్, నాణ్యత సమన్వయకర్త జంబోజు సత్తయ్య, జెండర్ అండ్ ఈక్విటీ సమన్వయకర్త విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# 33% మహిళా రిజర్వేషన్లులో ఓబీసీలను కోట చేర్చకుంటే దేశం అగ్నిగుండం అవుతుంది

**పిండ్రాల రాందాసు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం రాష్ట్ర జెయింట్**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20**



మహబూబబాద్ పట్టణ పరిధిలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి మహిళల 33% రిజర్వేషన్లు ఓబీసీ, కోట పూర్తి చేయకుండా రిజర్వేషన్ తీసుకొస్తే బీసీ సమాజమంతా పెద్ద యుద్ధమే చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం రాష్ట్ర జయంట్ కోఆర్డినేటర్ హెచ్చరించడం జరిగింది....
కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా.
పింద్రాల రాందాసు మాట్లాడుతూ.....
80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు రాష్ట్రంలో, దేశంలో కావచ్చు ఓబీసీలకు ప్రత్యేకమైన చట్టసభలు రిజర్వేషన్ అనేది లేదు, 2023 సెప్టెంబర్ నాడు
భారత రాజ్యాంగంలోని 10ఏ అమెండ్మెంట్ ప్రకారం 330ఏ ,333ఆ.ప్రత్యేక మహిళా బిల్లును చట్టసభల్లో తీసుకొచ్చినప్పటికీ అప్పటి ప్రతిపక్ష నాయకులు, అధికార బిజెపి నాయకులు ఓబీసీల కోసం చర్చ చేస్తామని చెప్పి ఓబీసీల గురించి చర్చ లేకపోవడం దుర్మార్గమైన చర్య అని, అదే కాకుండా 2011 సెన్సెస్ ప్రకారం ఈ మహిళ బిల్లు వచ్చే ఎన్నికల్లో అమలు పరుస్తామని అని చెప్పి ఈరోజు మాట మారుస్తూ డీ లిమిటేషన్ పేరు మీద,కాలయాపన చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలి, దేశంలో బీసీ ప్రధానమంత్రి ఉండి బీసీల గురించి కనీసం మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమైన చర్య
వెంటనే ఈ 33% మహిళా రిజర్వేషన్లులో ఓబీసీల కోట పూర్తి చేయాలని మాట్లాడడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు,
రవణమ్మ, గురువమ్మ, అచ్చమ్మ, భారతమ్మ, సుజాత, కుమార్ శంకర్, మల్లేష్ సుశీల.పెద్ద సుశీల
కల్యాణి పద్మ,సుగుణ ఉపేంద్ర
వెంకటమ్మ ఆత్మాసింగ్ తదితరులు పాల్గొన్నారు

## కారంపూడి లో జరిగిన సిఎం చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 20;**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో ఏపీ సిఎం, అమరావతి సృష్టికర్త చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని భారీ కేకు ను కట్ చేసి చంద్రబాబు నాయుడి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ సీనియర్ నేత నోముల నరసింహ ఆకస్మిక మృతి...

**పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు**

**చింతపల్లి, ఏప్రిల్ 20: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు నోముల నరసింహ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.నోముల నరసింహ భౌతిక కాయంపై పూలమాల వేసి, ఎర్ర జెండా కప్పి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉజ్జిని యాదగిరిరావు, ఉజ్జిని యుగేందర్రావు, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య మాట్లాడుతూ సీనియర్ నాయకుడు నోముల నరసింహ చాలా కాలం పాటు పార్టీకి సేవలందించారని పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలలో ఆయన చురుగ్గా పాల్గొనేవారని, ఆయన మరణం పార్టీకి తీరని నష్టమని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు ముదిగొండ మురళీకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు కొడిదల వెంకటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మల్గం నరసింహ, నల్లవెల్లి సోమయ్య, దుగ్యాల వీరయ్య, జోగు శ్రీరాములు, పులిజాల కాశయ్య, నల్ల రాములు తదితరులు పాల్గొన్నారు

## తాటిచెట్టు నుంచి కాలు జారి గాయాలపాలైన గీతాకార్మికుడు ఓరుగంటి సత్యం పరమర్శించిన సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 21 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ ఏప్రిల్ 20: హుజూర్ నగర్ గ్రామంలోని లింగగిరి రోడ్ లో గీత కార్మికుడు ఓరుగంటి సత్యం సోమవారం రోజున రోజువారీ గా తాటిచెట్టు ఎక్కే క్రమంలో ఉదయం తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారి కిందోప్పడినాడు. అక్కడ ఉన్న తోటి గీత కార్మికులు చూసి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఎడమ మడమ విరిగింది అని తెలిపారు. సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ మాట్లాడుతూ గాయపడిన గీతకార్మికుడి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు. ఓరుగంటి సత్యం ను పరామర్శించినా వారిలో కారింగుల వెంకటేశ్వర్లు, బత్తిని వీరప్రసాద్, ఓరుగంటి రంజిత్ లు ఉన్నారు.

# నరేష్ గురు స్వామి ఆధ్వర్యంలో నగర సంకీర్తన

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 21 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



హుజూర్నగర్ పట్టణంలో ఈ నెల గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మాలాదరణ స్వాములు నరేష్ గురు స్వామి ఆధ్వర్యంలో సాయంత్రం ఐదు గంటలకు మల్లన్న నగరంలోని శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ నుండి వయా కనకదుర్గమ్మ టెంపుల్ ముత్యాలమ్మ గుడి వరకు స్వామివారి భజన చేస్తూ నగర సంకీర్తన కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు లిూూ= ఫౌండేషన్ చైర్మన్ అదేర్ల శ్రీనివాస్ రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లి రవి, మాజీ వీూ గూడెపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు సుంకరి శివరాం యాదవ్, కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ గంజి శివ మరియు నియోజకవర్గ ూ సెల్ అధ్యక్షులు తేజవత్ సైదులు నాయక్, బంటు సైదులు, బట్టు సోమయ్య తదితరులు అలాగే ఇట్టి కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాలాధారణ స్వాములు, మరియు స్వామి వారి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందని
నగర సంకీర్తన కార్యక్రమం అనంతరం స్వాములకు, భక్తులకు,2000 మంది కి అల్పాహార (బిక్ష )విందు కలదు??
ఇట్లు
శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ్వామి పీఠం

# బాధిత కుటుంబానికి బాసటగా “జనం కోసం మనం” స్వచ్ఛంద సంస్థ.




**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20.**

“ జనం కోసం మనం” అనే స్వచ్ఛంద సంస్థ మరొకసారి మండల హద్దులు దాటి తన దాతృత్వాన్ని నిరూపించుకుంది. మణుగూరు మండలంలో నెలకొల్పిన అనేక స్వచ్ఛంద సంస్థల్లో “ జనం కోసం మనం” అనే స్వచ్ఛంద సంస్థ ఉంది. పేరులో ఉన్న జనం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తూ తమ సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం, సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు సమ్మక్క (52) తీవ్ర అనారోగ్యంతో తలలో రక్తం గడ్డ కట్టగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించటశీతో , ప్రస్తుతం ఎంజీఎం వరంగల్ లో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మక్కకు వైద్యం కోసం అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారింది. రోజువారీ కూలి పనిపై ఆధారపడే కుటుంబం కావడంతో చికిత్స ఖర్చులు భారంగా మారాయి.

ఈ విషయం తెలుసుకున్న మణుగూరు పట్టణానికి చెందిన “జనం కోసం మనం” స్వచ్ఛంద సంస్థ స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని సమ్మక్క కుటుంబ సభ్యులకు అందించింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్, బండారు సురేష్, ఎస్కే అజారుద్దీన్ పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన నాయకుడు చంద్రబాబు

**- ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు**
**- వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**
**- సంపూర్ణ ఆయురారోగ్యాలతో చంద్రబాబు ఉండాలని పూజలు**
**- సేవా కార్యక్రమాల్లో పాల్గొని, చలి వేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**

తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డుల్లోని ప్రతి గుడి, మసీదు, చర్చిల నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ప్రార్ధనలు నిర్వహించారు. కావలి పాతూరు శివాలయంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వేసవి దృష్ట్యా కావలి పట్టణంలోని రైతు బజార్ వద్ద కావలి డిఎస్పీ వివి రమణ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే చలివేంద్రం ప్రారంభించారు. అందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అన్న క్యాంటిన్ వద్ద పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడుసతీమణి భువనేశ్వరి అన్న క్యాంటిన్ లో ఒక్క రోజు మూడు పూటల ఉచితంగా ఆహారం అందించడం కోసం రూ. 76 లక్షలు అందజేయడం జరిగిందని ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటా పండగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. నవ్యాంధ్ర సృష్టికర్తగా పేరుగాంచిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానేత అని ఎమ్మెల్యే కొనియాడారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కావలి నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రానికి మరిన్ని సంవత్సరాలు సేవ చేయాలని ప్రజలు ప్రార్ధనలు చేయడం జరిగిందని తెలిపారు. 76వ వసంతాన్ని పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చంద్రబాబు ఆశీస్సులతో కావలి పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అందరూ అంకితభావంతో సేవ చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తమ జీవితంలో చేసిన సేవల ద్వారానే ప్రజల గుండెల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. మనం మరణించిన తర్వాత కూడా ప్రజలు గుర్తుంచుకోవాలంటే సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం అత్యంత ముఖ్యమని అన్నారు. మూడు రాజధానులు అనవసరమని, రాష్ట్ర అభివృద్ధికి అనుభవజ్ఞుడైన నాయకత్వం అవసరమని, ఆ పాత్రను చంద్రబాబు నాయుడు సమర్థంగా నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఐదు ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. మొదటి కేంద్రాన్ని నేను ప్రారంభించడం జరిగిందని, మిగతా కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదనంగా మున్సిపాలిటీ తరపున కూడా మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ముఖ్యమని ఎమ్మెల్యే చెప్పారు. ఈ నేపథ్యంలో దాతృత్వం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం, మున్సిపాలిటీ, పోలీస్ శాఖల సహకారంతో ఎక్కడైనా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునే వారికి అనుమతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి

## నేడు ఉపాధి హామీ 'సామాజిక తనిఖీ' సదస్సు

తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 20/ జనసముద్రం న్యూస్ :
మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం భారతి సోమవారం ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు జరిగిన పనులు, నిధుల వినియోగంపై ఈ తనిఖీ నివేదిక సమర్పించడం జరుగుతుందని, కావున మండలం ప్రజా ప్రతినిధులు, ఎన్.ఆర్.ఇ.జి.యస్ అనుబంధ శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ వేతనదారులు, మేట్లు, ఇజియస్ సిబ్బంది హాజరు కావాలని భారతి తెలిపారు.

## ప్రజా సమస్యల పై మూడు అర్జీలు

తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 20/జనసముద్రం న్యూస్ :
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం.భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
రాపాక గ్రామానికి చెందిన కొల్లి రాజు నల్గొండ గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని ఇటుక బట్టీలు ఉన్నాయి వాటి వివరాలు తెలియజేయాలని అర్జీని అందించగా, రఘుదేవపురం గ్రామానికి చెందిన సుంకర సతీష్ చీపురుపల్లి, నాగంపల్లి గ్రామాల పరిధిలో ఉన్న క్వారీలు, క్రషర్లు వివరాలు కోరగా, రఘుదేవపురం గ్రామానికి చెందిన చింతా పద్మజ పురుషోత్తపట్నం నందు గల నివాస స్థలం తక్కువగా ఉందని సర్వే చేయాలని అర్జీని అందించినట్లు భారతి తెలిపారు.

## విజయదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ




తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 20/ జనసముద్రం న్యూస్ :
మండలంలోని బొబ్బిల్లంక గ్రామం ప్రభాకర్ నగర్ కాలనీలో శ్రీ విజయదుర్గ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి హాజరై అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం వెంకటలక్ష్మిని సత్కారించారు.
అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సర్వమత ప్రార్థనలు

### జనసేన శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను.



విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్
బిజనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గాల్లో సర్వమత ప్రార్ధనలు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. కావున ఆయా నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు మరియు పీఓసీలతో సమన్వయం చేసుకుంటూ, సంబంధిత ప్రాంతాల్లో నిర్వహించే సర్వమత ప్రార్థన కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## శ్రీవారిని దర్శించుకున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు




తిరుమల : జన సముద్రం ప్రతినిధి సురేష్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు సోమవారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని, ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్-1 రాష్ట్రంగా ఎదగాలని ప్రార్థించినట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరిపై దేవుని కటాక్షం మెండుగా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే అవకాశం కలగాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న తన లక్ష్యానికి దైవ బలం తోడుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం తిరుచానూరు పద్మావతిదేవి ని దర్శించుకున్నారు.

## పోలవరం బాధితులకు న్యాయం చేయాలి : మంత్రి నిమ్మలకి పలివెల వీరబాబు విజ్ఞప్తి



తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 20/జనసముద్రం న్యూస్ :
జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికీ పునరావాస ప్యాకేజీలు అందని బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, పరిహారం పంపిణీలో పారదర్శకత పాటించి, అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చాలని మంత్రికి పలివెల విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని పలివెల సూచించారు. నిర్వాసితుల సమస్యలను సానుకూలంగా స్పందించిన మంత్రి, త్వరలోనే పునరావాస ప్యాకేజీలు విడుదలయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని పలివెల వీరబాబు మంత్రి హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌తోనే సమానత్వం, అభివృద్ధి: డా. షేక్ మహబూబ్ వలి




కనిగిరి, ఏప్రిల్ 20 (జనసముద్రం న్యూస్)
కనిగిరి పట్టణంలోని ముస్లిం షాది ఖానాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉత్సాహంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.
నియోజకవర్గంలో మైనారిటీ సెల్ బలోపేతానికి భాగంగా పలు నియామకాలు చేపట్టారు. కనిగిరి పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ ఖాసింసా, కనిగిరి మండల మైనారిటీ సెల్ ఛైర్మన్‌గా షేక్ ఖాజావలి, హెచ్.ఎం పాడు మండల మైనారిటీ డిపార్ట్‌మెంట్ సెల్ అధ్యక్షుడిగా షేక్ మద్బుల్‌కు నియామక పత్రాలు అందజేశారు.
ఈ సందర్భంగా డా. మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మత, జాతి భేదాలు లేకుండా అందరికీ సమాన గౌరవం కల్పించే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, మత రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు కాంగ్రెస్ వైపు పెద్దఎత్తున ఆకర్షితులు అవుతారని తెలిపారు.
పార్టీ సిద్ధాంతాలను విశ్వసించే ప్రతి ఒక్కరినీ ఆహ్వానించి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
సమావేశంలో నాయకులు డా. మహబూబ్ వలిని దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హల్లోజీ మస్తాన్, మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ ఫిరా, పి.వి రెడ్డి, ఇరిగినేని వెంకట నరసయ్య, షేక్ అబ్దుల్ కలాం, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో అరకు కాఫీ షాపు ప్రారంభం

### డ్వాక్రా సీఏలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు




జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 20
ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.
ద్వారకాతిరుమల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వం, డిఆర్డిఏ సెర్ప్ సహకారంతో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాపునుగోపాలపురం ఎమ్మెల్యేమద్దిపాటి వెంకటరాజు సోమవారం ప్రారంభించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**
.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను పెంపొందించేందుకు, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.
అనంతరం మండలంలోని డ్వాక్రా క్లస్టర్ యానిమేటర్లకు ప్రభుత్వం పంపిణీ చేసిన సెల్‌ఫోన్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మహిళా సంఘాల లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, ఏపీడీ అనిత, డీపీఎం పార్థసారథి, అరకు కాఫీ సీఈవో వర్మ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, మాసిరెడ్డి హరిబాబు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య బొబ్బ రాము, రేగంటి రాంబాబు, అద్దంకి శేఖర్, గోపాలపురం నియోజవర్గ వాణిజ్య విభాగం ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రబాబు, మండల ఐటీడీపీ ఏపూరి కిషోర్, ఎంపీటీసీ కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాస రావు, గ్రామ నీటి సంఘం అధ్యక్షులు అచంట సోమకేశ్వరావు, గ్రామ పార్టీ నాయకులు గరిమెళ్ళ రాంబాబు, పెండ్లి నాగరాజు, అచంట సత్యనారాయణ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ సమాజ స్వాప్నికుడు చంద్రబాబు..!





-అంబరాన్ని తాకిన చంద్రబాబు జన్మదిన వేడుకలు..!
-76 కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు
-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 20
సమ సమాజ స్వాప్నికుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. సోమవారం నియోజకవర్గం వ్యాప్తంగా విజనరీ సీఎం నారా చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు నందు పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి భారీ కేక్ ను కట్ చేసి, శ్రేణులకు పంచి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక వడ్డె ఓబన్న సెంటర్ నందు పట్టణాధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, 76 కేజీల భారీ కేక్ ను పెద్దఎత్తున తరలివచ్చిన కూటమి పార్టీల శ్రేణుల సమక్షంలో కట్ చేసి, సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆ ప్రాంతంలోనే పార్టీ నాయకులు ముంజు ల వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి కోట్లాది మంది హృదయాల్లో చంద్రబాబు చెరగని ముద్రవేసుకున్నారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకుపోవడంలో సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఐదేళ్లు మాచర్లను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు దోచుకుని, రాక్షస పాలన సాగించారని విమర్శించారు. గుడుంబ శంకర్ మాదిరిగా పిన్నెల్లి సోదర్లు ఎన్నో అక్రమాలకు పాల్పడి, నియోజకవర్గాన్ని ఛంబల్ లోయ కన్నా దారుణంగా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసిన కృష్ణాజిల్లా జనసేన పార్టీ నాయకులు, ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నెరుసు కృష్ణాంజనేయులు




విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్
విజయవాడ ఆటోనగర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాలు మేరకు ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నెరుసు కృష్ణాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీఅధ్యక్షులుఆంధ్రప్రదేశ్ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడి శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో మరియు గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించిన ఏకైక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. కౌలు రైతుల కుటుంబాలకు, భవన నిర్మాణ రంగాలకు చెందిన కుటుంబాలకు ఆయన ఇచ్చిన భరోసా ఆయనకి ఆశీస్సులు అని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ట్విట్ చేసి త్వరగా కోలుకోవాలని చెప్పారంటే ఆది ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. సోషల్ మీడియా ద్వారా తెలిసిన, విద్యార్థుల ద్వారా తెలిసిన గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్లు కూడా వేయించి దశాబ్దాల పాటు ఉన్నటువంటి సమస్యను తీర్చి వారి ముఖంలో చిరునవ్వును ఆనందాన్ని చూసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు. కాంగ్రెస్ హాయంలో పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా వెనుక బడిన జిల్లాలో రోడ్లు, మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితినీ, ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అందుకు భిన్నంగా విద్యార్థి అడిగిన వెంటనే రోడ్డు మంజూరు చేయించి, నిధులు విడుదల చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని రఘువీరారెడ్డి ప్రసంశించడం జరిగిందన్నారు.
వీరందరి ఆశీస్సులు ప్రేమ, ఆప్యాయతలు ముఖ్యంగా జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల దీవెనలు పూర్తిస్థాయిలో ఉంటాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ,
రాష్ట్ర పీఏసీ సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, డివిజన్అధ్యక్షులు రామాయణపు కోటి, పెనమలూరు సుధాకర్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు అచిత, కల్పన, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం లో సందడి చేసిన సినీ నటి అనసూయ






**నరసాపురం ఏప్రిల్ 20**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం స్టీమర్ రోడ్ లో ఈరోజు జీవి మాల్ ప్రారంభోత్సవానికి సినీ నటి ప్రముఖ యాంకర్ అందాల తార అనసూయ విచ్చేశారు. అనసూయని చూసేందుకు గ్రామ నలుమూలల నుంచి అభిమానులు ఎండను సైతం లెక్కచేయకుండా జీవి మాల్ ఎదుట భారులు తీరారు. అనసూయ వచ్చిన తర్వాత స్టేజి పై ముందుగా అభిమానులతో ముచటించారు. అనంతరం అనసూయ మీడియాతో మాట్లాడుతూ నరసాపురం పట్టణానికి రావడం ఇదే ప్రధమం అని తనను ఎంతగానో ఆదరిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. జీవి మాల్ లో నాణ్యత ప్రమాణాలతో కూడిన బారీ డిస్కౌంట్ తో దుస్తులు అందుబాటులో ఉన్నాయని నరసాపురం చుట్టుపక్కల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# గృహ గణన పై ఎన్యూమరేటర్లు కు మరియు సూపర్వైజర్ లకు నేటితో శిక్షణ పూర్తి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 20,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలో కొయ్యలగూడెం మండలంలోని జనగణనబి2027 మొదటి విడత కు సంబంధించిన గృహ గణనకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నేటితో అనగా 20.4 .2026 తో కొయ్యలగూడెం మండలంలోని 154 మంది ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్స్ అందరికీ విజయవంతంగా ముగిసాయి మూడో బ్యాచ్ (చివరి) బ్యాచ్ శిక్షణ కార్యక్రమాల ముగింపు సమావేశానికి విచ్చేసిన ఎంపీడీవో కిరణ్ కుమార్ ఈ గృహ గణన ను సమర్ధవంతంగా, ఖచ్చితత్వంగా నిర్వహించాలని ఎన్యూమరేట్ లకు పిలుపునిచ్చారు, అదే విధంగా గృహగణనకు సంబంధించిన 34 ప్రశ్నలు సహనంతో చక్కగా కుటుంబాల నుండి సేకరించాలని

ఈ జనగణన 2027 నందు జిల్లాలో మన మండలాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు తమ పనిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఈ శిక్షణ చాలా విలువైందని గృహగణనను విజయవంతంగా చేయడానికి శిక్షణ ఎంతో ఉపయోగపడిందని తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కిరణ్ కుమార్ , ఏ ఎస్ జి ఓ జి.ప్రసాద్ రావు మరియు ఫీల్ ట్రైనర్లు షేక్ రఫీ, కె.వరప్రసాద్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నార్తులకు అపన్నహస్తం అన్నక్యాంటీన్లు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 20**

అన్నార్తుల ఆకలి దప్పికలు తీరుస్తూ అన్నక్యాంటీన్ల ద్వారా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆపన్నహస్తం అందిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పురుర్ఘాటించారు. సోమవారం సీఎం చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక అన్నక్యాంటీన్ ఎమ్మెల్యే సందర్శించారు. క్యాంటీన్ ఉద్యోగులు, ప్రజల సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేసి, చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు అన్నప్రసాదాలను వితరణ చేసి, వారితో కలిసి భోజనం చేశారు. ఆహారం నాణ్యత గురించి ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ సిబ్బంది పనితీరుపై చర్చించారు. ప్రతి నెల కూటమి ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమంపై ఆరా తీశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..., అంత్యోదయ వర్గాల్లో అన్నార్తుల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన అన్నక్యాంటీన్లపై ఆనాడు వైసీపీ ప్రభుత్వం కక్ష కట్టి దుశ్చర్యలకు పాల్పడిందని వాపోయ్యారు. ఐదేళ్ల పాటు అన్నక్యాంటీన్లు మూసి వేసి, పేదవాళ్ల కడుపుగొట్టి దుర్మార్గుడు సైకో జగన్ అని మండిపడ్డారు. ఇదిలా ఉంటే మాచర్ల పట్టణంలో ఉన్న అన్నక్యాంటీన్ భవనాన్ని రాక్షస పిన్నెల్లి సోదర్లు లిక్కర్ గోదాంగా మార్చి వాడుకున్నారని ఆరోపించారు.

76 సంవత్సరాల వయస్సులో కూడా చంద్రబాబు అహర్నిశలు పేదల సంక్షేమం కోసం పాటు పడటం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు చంద్రబాబు పెద్దపీట..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 20**

మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల డ్వాక్రా యానిమేటర్లకు మొబైల్ ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దాదాపు 220 ట్యాబులను యానిమేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., మహిళ సమాన హక్కు కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ చట్టసభల్లో నినదించి, చట్టాలను చేశారని గుర్తు చేశారు. నాడు విజనరీ లీడర్ చంద్రబాబు పాలనలో కూడా మహిళామణులకు అగ్రపీట వేస్తున్నారని వెల్లడించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల రూపకల్పన, తల్లికి వందనం, ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలెండర్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, మహిళా పక్షపాతి చంద్రబాబు అని ముద్ర వేసుకున్నారని వివరించారు. ఆయన జన్మదిన నాడు డ్వాక్రా సంఘాలకు ఎంతగానో ఉపమోగపడే ట్యాబులను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్ట్ ఎడిషనల్ డైరెక్టర్ రాజా ప్రతాప్ సింగ్, ఎంపీడివో ఫణీకుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వేడికి విరుగుడు తాటి ముంజలు.. డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

**(జనసముద్రం )(రాజుపాలెం) (నాయక్)**

ముంజలు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలి పెట్టరువేసవిలో ప్రకృతి మనకు అందించే అద్భుతమైన వరం తాటి ముంజలు. వీటిని తినడం వల్ల కలిగే అపరిమితమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ వాటి ఉపయోగాలు తెలియపరుస్తున్నారు ఎండాకాలం రాగానే నోరూరించే తాటి ముంజలు ప్రతి వీధిలోనూ దర్శనమిస్తాయి. కేవలం చలవ కోసమే కాదు, సంపూర్ణ ఆరోగ్యం కోసం కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి. వీటిని ఇంగ్లీష్ లో ఐస్ యాపిల్ అని పిలుస్తారు. మండుతున్న ఎండల నుండి ఉపశమనం పొందడానికి తాటి ముంజలు ఎందుకు ఉత్తమమైనవో ఇక్కడ తెలుసుకోండి.

శరీరానికి సహజమైన కూలెంట్: తాటి ముంజలు శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. శరీరానికి చలవ చేసి డీహైడ్రేషన్ నివారిస్తుంది. తాటి ముంజెల్లో నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఎండల వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి నీరసపడినప్పుడు, ముంజెలు తింటే తక్షణ శక్తి లభిస్తుంది. ఇవి శరీర ఉష్ణోగ్రతను సహజంగా నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడతాయి.జీర్ణక్రియ మెరుగుదల: పొట్ట సమస్యలతో బాధపడేవారికి తాటి ముంజలు ఒక దివ్యౌషధం. ఇవి జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ సమస్యలను నివారించడంలో ఇవి సహాయపడతాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే వికారం, జీర్ణ సమస్యలను





తగ్గించడంలో ఇవి మేలు చేస్తాయి.పోషకాల గని: తాటి ముంజల్లో విటమిన్ ఎ, బి, సి లతో పాటు పొటాషియం, ఐరన్, కాల్షియం, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి, మెటబాలిజం మెరుగుపడటానికి తోడ్పడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక తక్కువ క్యాలరీల ఆహారం. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారు నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.చర్మ ఆరోగ్యం: ముఖ్యంగా వేసవిలో వచ్చే చర్మ సమస్యలైన చెమటకాయలు, దద్దుర్లు తగ్గించడానికి ఇది సహజ ఔషధంగా పనిచేస్తుంది. ముంజలలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై వచ్చే చెమటకాయలు, దురద, ఎండ వల్ల కలిగే చర్మ సమస్యలను తగ్గిస్తాయి. వేసవిలో వచ్చే చెమటకాయలు లేదా ఎండ వల్ల చర్మంపై వచ్చే మంటను తగ్గించడానికి ముంజెలలోని నీరు లేదా గుజ్జును చర్మంపై రాసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

జాగ్రత్తలు: చాలామంది తాటి ముంజలపై ఉండే పైన సన్నని పొరను తీసి తింటారు. కానీ, ఆ పొరలోనే అధిక పోషకాలు, ఫైబర్ ఉంటాయని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ చెబుతున్నారు. ముంజలు మరీ ముదిరిపోకముందే తింటే ఆరోగ్యానికి మరింత శ్రేయస్కరం. కృత్రిమ శీతల పానీయాల కంటే ప్రకృతి సిద్ధంగా లభించే తాటి ముంజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ వేసవిలో మీ డైట్‌లో వీటిని తప్పకుండా భాగం చేసుకోండి.గమనిక: తాటి ముంజలను ఎక్కువగా తింటే కడుపునొప్పి లేదా అజీర్తి కలిగే అవకాశం ఉంది. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది. మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి.

# నరసాపురంలో షాపింగ్ మాల్ ని ప్రారంభించిన ప్రముఖులు

**నరసాపురం ఏప్రియల్ 20**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**





నరసాపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన జివి మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నరసాపురం పట్టణంలో ఇటువంటి వాణిజ్య సంస్థలు ప్రారంభం కావడం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పట్టణ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు , మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నరసాపురం ప్రాంతంలో స్థాపించడం ద్వారా సుమారు మంది నిరుద్యోగులకు ఉపాధి చేకూరుతుందనిఈఅవకాశంవారికి కల్పించినందుకు జీవీ మాల్ యాజమాన్యానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

అలాగే వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

- సంక్షోభాలను అవకాశాలుగా మలిచే నేత చంద్రబాబు
- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ రమణ
- రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేసే విజనరీ లీడర్ చంద్రబాబు - ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దశాబ్దాలుగా తన ప్రత్యేక గుర్తింపును నిలబెట్టుకున్న దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని సోమవారం ఒంటిమిట్టలో తెలుగు తమ్ముళ్లు అత్యంత ఘనంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు . రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకుడి పుట్టినరోజును ఆధ్యాత్మిక వాతావరణంలో జరపాలని భావించిన పార్టీ శ్రేణులు, రెండవ అయోధ్య గా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ను వేదికగా ఎంచుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాల్లో కార్యకర్తలు, అభిమానులు గుమికూడగా, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, నాయకుడికి ఆయురారోగ్యాలు కలగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ప్రార్థనలు చేశారు. ఆలయంలోచంద్రబాబు పేరుపై అర్చన జరిపించడం ద్వారా ఆయనపై ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని వ్యక్తం చేశారు.

అర్చన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పసుపు కండువాలు కట్టుకున్న తెలుగు తమ్ముళ్లు నినాదాలతో మార్మోగిస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా ఎస్వీ రమణ మాట్లాడుతూ "చంద్రబాబు ఒక సాధారణ రాజకీయ నాయకుడు కాదు, సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకునే ఒక దార్శనికుడు, అభివృద్ధి అంటే ఏమిటో రాష్ట్రానికి చూపించిన మార్గదర్శి. సాంకేతికతను పరిపాలనలో ప్రవేశపెట్టి, ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేసిన మహానేత" అని పేర్కొన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే విజనరీ లీడర్, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనని, ప్రపంచ స్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ అపూర్వమని అన్నారు. గ్రామీణ అభివృద్ధి నుంచి నగరీకరణ వరకు ప్రతి రంగంలో సమగ్ర దృష్టితో పనిచేసిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. రైతులకు సాంకేతిక సహాయం, నీటి పారుదల ప్రాజెక్టులు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారతకు ప్రత్యేక పథకాలుడ ఇలా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణం ద్వారా ప్రపంచ స్థాయి రాజధాని కలను సాకారం చేయాలని చేసిన ప్రయత్నం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ...చంద్రబాబు కేవలం పరిపాలకుడే కాదు, క్రమశిక్షణకు ప్రతీక అని వివరించారు. రోజుకు గంటల తరబడి పనిచేసే శక్తి, సమయపాలన, స్పష్టమైన లక్ష్యాలు, అమలు పట్ల కట్టుదిట్టమైన పర్యవేక్షణడ ఇవన్నీ ఆయన నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయని చెప్పారు. యువతకు ఆయన జీవితం ఒక ప్రేరణ అని, కష్టపడి సాధించాలనే తపన ఉంటే ఎంతటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ఆయన నిరూపించారని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో విలువలు, పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగండ ఈ మూడు అంశాలను సమన్వయం చేసిన అరుదైన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అనంతరం స్థానికంగా చెరువు కట్టపై ఉన్న శివాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎస్వీ రమణ, శ్రీనివాసరాజు, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, పాలా బాద్ బుజ్జి, శ్రీహరి, నామాల వెంకటయ్య, చింత గింజల సుబ్రమణ్యం, శెట్టిపల్లి నరసింహులు, బాల మునయ్య, గజ్జల శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీ రెడ్డి, సురేష్ రాజు, మహీం, కత్తి అయ్యవారయ్య, తమ్మిశెట్టి అయ్యవారయ్య, దాది రామాంజనేయులు, పత్తి సుబ్బరాయుడు, నరసింహులు, రవి, నాగరాజు, గఫూర్, చంద్రపాల్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# సిబ్బందికి వేసవి ఎద్దడి గురించి తగు సూచనలు ఇచ్చిన కార్యదర్శి

**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా,గన్నవరం మండలం,కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సి.వి.ఎల్.ఆర్.ఎస్.వి.ప్రసాద్ శానిటేషన్ సిబ్బందికి వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎద్దడి కారణంగా కేసరపల్లి గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది ఆరోగ్య దృష్ట్యా పని సమయములు ఉదయం 6 గంటల నుండి 10:30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది పని వేళలు మార్పులు చేశామని, అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ గురించి వివరించి తగు సూచనలు ఇచ్చామని తెలిపారు.



# వెల్వడం మెయిన్ సెంటర్ చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ దాత: శ్రీ గురాల వెంకట కోటేశ్వర రెడ్డి

**మైలవరం ఏప్రిల్ 20:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



మైలవరం మండలం వెల్వడం శ్రీమతి లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద ఈ రోజు (ది 20-04-2026 సోమవారం) అక్షయ తృతీయ పండగను పురస్కరించుకొని ఉదయం 10గంటల నుండి సుమారు 800 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. స్వర్గీయ శ్రీ వేమిరెడ్డి వెంకట రెడ్డి జ్ఞాపకార్థం వారిమేనల్లుడు శ్రీ గురాల వెంకట కోటేశ్వర రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్నినిర్వహించాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దాత శ్రీ గురాల వెంకట కోటేశ్వర రెడ్డి గోపాలం మాస్టారు, సి.చ్ శ్రీనివాసరావు విచ్చేసిమజ్జిగ పంపిణీ ని గావించారు. ఈ సందర్భంగా కోటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు.

గోపాలం మాస్టారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన శ్రీ గురాల వెంకట కోటేశ్వర రెడ్డి నీ గూడూరు నాగి రెడ్డి అభినందించారు. . గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించేవారు మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకొన్నారు.

(గూడూరు నాగిరెడ్డి) పూర్వపు విద్యార్థి సంఘం ప్రతినిధి లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏ.పీ, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా వస్త్ర దానం భారీ అన్నదానం

**- విరాళ దాత ప్రముఖ వ్యాపారవేత్త విశ్వవిఖ్యాత నాయకుడు విశ్వేశ్వర నాయుడు**

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20**
**(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**




భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం మధ్యాహ్నం రాత్రి మూడు పూటలా ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేసి గొప్ప మానవత్వం చాటుకున్న విశ్వవిఖ్యాత నాయకుడు విశ్వేశ్వర నాయుడు ఏదో సందర్భంలో ఆశ్రమం సందర్శించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ అందించి , విరాళం అందించి భారీ అన్నదానం ఏర్పాటు చేసి భారీ వస్త్ర దానం ఏర్పాటు చేసి గొప్ప మానవత్వం చాటుకున్నారు ఎలాంటి శుభకార్యాలైన ఉన్నవారు ఉన్న వారిని మాత్రమే పిలిచి ఉన్న వారి ఆకలి తీర్చి ఉన్నవారితో కబుర్లు చెప్పి ఆనందపడే ఈ రోజులలో మారుమూల ప్రాంతంలో ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం యూట్యూబ్ ద్వారా మరియు వార్త పత్రికల ద్వారా గుర్తించి చూసిన విశ్వవిఖ్యాత నాయకుడు విశ్వేశ్వర నాయుడు ఎన్నో పేద కుటుంబాల ఆపద్బాంధవుడు అనాథల రక్షకుడు అయిన విశ్వవిఖ్యాత నాయకుడు విశ్వేశ్వర నాయుడు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు ఇలాగే ప్రతి ఒక్కరూ రాజకీయాలకు సంబంధం లేకుండా రాజకీయ వర్గాలకు సంబంధం లేకుండా కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని రాజకీయాల పార్టీల వారు అన్ని కుల మతాలవారు ఆశ్రమం సందర్శించి అందరి ఆకలి తీర్చు గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ప్రత్యేకంగా కల్పిస్తున్నారు మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం జాతీయ గౌరవాధ్యక్షులు అరుణ రెడ్డి వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ ఒక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు

శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు 9703105755,7382868619,8919311024, 9440883354.

# ప్రభుత్వ పాఠశాలల్లో నో వేకెన్సీ బోర్డులు పెట్టాలి

**- అదే మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష.**
**- రూ.5కోట్లతో గురుకుల పాఠశాల పునఃనిర్మాణం.**
**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**
**- ఇంటర్మీడియట్లో ప్రతిభ చూపిన 157 మందికి నగదు ప్రోత్సాహకాలు.**
**- స్వచ్ఛందంగా అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**
**- సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు,**
**- జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి**



**మైలవరం, (జి.కొండూరు),**
**ఏప్రిల్ 20: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ( జి అశోక్ ):**

ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ బోర్డులు, నో సీట్స్ అనే బోర్డులు పెట్టాలన్నదే మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష అని ఆ దిశగా మైలవరం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో సోమవారం ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ప్రతిభ చూపిన 157 మంది విద్యార్థినులకు రూ.8.20 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుతో పాటు ఆయన సతీమణి శిరీష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, జిల్లా కలెక్టరేట్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "

ఇటీవల ఆకస్మిక పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కుంటముక్కల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు తరగతి గదుల్లోనే రాత్రుళ్లు నిద్రిస్తూ, మళ్ళీ అక్కడే విద్యాబోధన జరుగుతున్న విషయాన్ని స్వయంగా చూశానన్నారు. అప్పట్లో మంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి వసంత నాగేశ్వరరావు ఈ పాఠశాలను శంకుస్థాపన చేసి ప్రారంభించారని, కార్యక్రమంలో నాలుగు దశాబ్దాల పాటు ఎంతమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ పాఠశాల శిథిలావస్థకు చేరిందన్నారు. మళ్లీ తిరిగి ఇప్పుడు పాఠశాల నిర్మాణానికి తను ప్రభుత్వానికి రూ.4కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఇందులో ఎంపీ నిధులు రూ.1.40 కోట్లు కాగా, డి.ఎం.ఎఫ్ నుంచి 2.60 కోట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. మరో రూ.1కోటి సి.ఎస్.ఆర్ నిధులు తను వెచ్చించి రూ.5కోట్లతో పాఠశాల పునఃనిర్మాణం చేసున్నట్లు వెల్లడించారు. బాలికల విద్యను ప్రోత్సహించడం కోసం అప్పట్లో 925 మార్కులు, అంతకు పైబడి సాధించిన వారందరికీ స్కాలర్ షిప్స్ ఇస్తామని ప్రకటించానన్నారు.

ఈ విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడి విద్యార్థినులు 255 మందికి 251 మంది పాస్అయ్యి 98.8 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. గత ఏడాది 92 శాతం కంటే ఈ ఏడాది ఎక్కువ శాతం ప్రతిభ ప్రదర్శించారన్నారు. వచ్చే ఏడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పేదల బిడ్డలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, సౌకర్యాలు ఉండాలనే ప్రధాన లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పాఠశాలతో పాటు కొండపల్లిలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా దత్తత తీసుకొని అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టినట్లు వెల్లడించారు. క్రీడా పరికరాల కోసం, ఇతర అవసరాలకు స్వచ్ఛందంగా సొమ్మును ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. టెన్త్ ఫలితాలు రాగానే ఆ విద్యార్థులతో కూడా ఇదే విధంగా మమేకమై ప్రోత్సాహకనగదుబహుమతులు అందజేస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మైలవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవడం కోసం కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు.

చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. పిల్లలు బాగా చదువుకుని వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. అంకితభావంతో విద్యాబోధనచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులను ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించి వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సోమవారం నిర్వహించారు. పేదల పక్షపాతి అయిన చంద్రబాబు నాయుడు పుట్టినరోజును, సామాన్యులైన ఉపాధి హామీ శ్రామికుల మధ్య నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి చేరుకున్న పార్టీ శ్రేణులు, అక్కడ శ్రామికులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కూలీల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. జై బాబు.. జై జై బాబు అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.

**ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ....**

నిరంతరం శ్రమించే వ్యక్తి అని, అందుకే ఆయన పుట్టినరోజును శ్రామికుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించాలని నాయకులు ఆకాంక్షించారు. శ్రామికుల కష్టాలను గుర్తించే నాయకుడిగా ఆయనకు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు.గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు,జిల్లా కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట్రాజు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఈ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన కార్యకర్తలు, ప్రజలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు గ్రామ పార్టీ నాయకులు కంపసాటి రామకృష్ణ, పాకనాటి శ్రీమన్నారాయణ, కొంత్రపాటి వెంకన్న, గుడిమెట్ల గంగాధర్ రావు, పెద్దింటి నాగు , ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు కుర్చీలు, ఫ్యాన్లు అందజేత.

**మైలవరం/ ఏప్రిల్ 20 :**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



మైలవరం మండలం మండలంలోని చిలుకూరి వారి గూడెం శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైలవరం శ్రీ జయలక్ష్మి జ్యువెలర్స్ యజమాని బయన శ్రీనివాసరావు 75 కుర్చీలు, 12 సీలింగ్ ఫ్యాన్ లను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నే కుసుమ కుమారికి అందజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వగ్రామంలోని పాఠశాలకు ఉపయోగపడే పరికరాలను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చేగొండపల్లిలో విజయ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా

## పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు ఉచితంగా వంద ఉషాకుట్టు మిషన్ల పంపిణీ

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 20,**






ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం చేగొండపల్లిలో స్టేట్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ నాయక్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,

ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది, ప్రముఖులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు, స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి విజయ్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ఉషా కంపెనీ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు, మహిళల సాధికారత కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని నాయకులు పేర్కొన్నారు, లబ్ధిదారులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో కూటమి నాయకులు జేష్ఠ రామకృష్ణ, దుగ్గిరాల బాబి, ఘటయ్య, కృష్ణ, రత్నయ్య, సిద్దు, రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు మాదేపల్లి. కృష్ణ, నంగినీడి. బాబి, ఓబిలి శెట్టి. ప్రసాద్, సోమరౌతు. మంగయ్య, సంగినేడి. రాము, సాయి, జనసేననాయకులులోవిశెట్టి. వీరబాబు, హాజరయ్యారు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని.





**మైలవరం/ ఏప్రిల్ 20 :**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి : (జి అశోక్)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా మైలవరం నియోజకవర్గ ఇబ్రహింపట్నం నందు ఎన్టీఆర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గౌరవ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో, మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నిర్వహణలో జరుగుతున్న మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు, అనంతరం రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తం దానం చేసిన అంకెం సురేష్ యూత్, జి.కొండూరు సభ్యులను అభినందించారు, అనంతరం మాట్లాడుతూ ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలను అత్యవసర పరిస్థితుల్లో కాపాడుతుందని అత్యంత పవిత్రమైన మరియు గొప్ప మానవతా చర్య అన్నారు, ఈ కార్యక్రమంలో బెజవాడ గణపతి, గరిమెళ్ళ వెంకట తేజ తదితరులు పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లి లో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20**

లక్కిరెడ్డిపల్లెలో రాష్ట్ర ముఖ్యమంత్రి 76వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు,అభిమానులకు,ప్రజలకు పంచిపెట్టారు. యనుముల మదన్ మోహన్ మాట్లాడుతూ నవ్యాంధ నిర్మాత, ఆంధ్రుల అభిమాన నాయకుడు, అపర చాణిక్యుడు, సాంకేతిక విప్లవాన్ని సామాన్యుడికి చేరువచేసిన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అభివృద్ధి, సంక్షేమం,టెక్నాలజీని మేలవించి ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైనబాటలు వేశారన్నారు.

76 ఏళ్ల వయసులోనూఅలుపెరిగిన శ్రామికునిగా, క్రమశిక్షణకు మారుపేరుగా ఆయన ప్రస్థానం అద్వితీయం. తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చంద్రబాబు ధార్మికత నేటి సమాజానికి దిక్సూచి.





ప్రపంచ స్థాయి సంస్థలను ఆంధ్ర రాష్ట్రానికి రప్పించి అభివృద్ధి జరిగితేనే సంక్షేమ సాధ్యమని అభివృద్ధిని తన జీవితాశయంగా మార్చుకున్న రాజనీతికోవిందుడు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, బాలే రెడ్డయ్య, శశీకరపు జయరాములు, గంగమ్మ గుడి చైర్మన్ సోది వెంకటేశ్వర యాదవ్, మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవానంద్ రెడ్డి, కావాలి ఆంజనేయులు, మండ్ల రామాంజనేయులు, డీలర్ అన్వర్, మల్లీ, సయ్యద్ మసూద్, డీలర్ అమీర్, సర్పంచ్ కేశవులు, మాజీ ఎంపీటీసీ గంగయ్య, చిన్నబ్బి,రాజా, పెద్ద రెడ్డియ్య యాదవ్, లక్కిరెడ్డిపల్లె తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య ఆర్కే హేమంత్, పృధ్వి, రెడ్డన్న, రవి, గంట వెంకట కృష్ణయ్య, ఒట్టి కాల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేరుగా రంగంలోకి దిగి న సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం.

## అనుమతికి మించి రవాణా చేసే వాహనాలపై ఉక్కుపాదం మోపిన పోలీస్ శాఖ.

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్,20:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్, వి, రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం, సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం, డైరెక్టుగా రంగంలోకిదిగారు, ఇకనుంచి ప్రమాదాలను అరికట్టడమూ లో భాగంగా టిప్పర్లు కంపెనీ ఇచ్చిన పరిమితికి మించి ఓ వర్ లోడ్లు రవాణా చేస్తూ, పట్టా కట్టకుండా లారీలు నడుపుతూ విచక్షణ రహితంగా, నేషనల్ హైవే పై ద్విచక్ర వాహనదారులకు, కార్లకు అత్యంత ప్రమాదకరంగా రవాణా చేసే వాహనాలపై చర్యల్లో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్, నేరుగా రంగంలోకి దిగి సుబ్రహ్మణ్యం, ఫైన్లు వేశారు.





అనుమతులకు మించి రవాణా చేస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీంపట్నం రింగ్ సర్కిల్లో, టిప్పర్ లారీల ఓనర్స్కు, డ్రైవర్లకు, హెచ్చరికలు జారీ చేస్తూ వారికి ఇకనుంచి ఇది మొదలుకొని ఎవరూ కూడా పోలీసు వారి ఆదేశాలను పాటించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

ప్రమాదాలు జరగకుండా ఎటువంటి ప్రాణన నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు, ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణం పై ఆగని అల్లికలు

## మళ్లీ అవే మాటలు చెప్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు : పులిమల రూబెన్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 20 :**

వరికిపూడిసెల ఊసెత్తి ఇప్పటికీ 75 సంవత్సరాలు. ప్రతి ప్రభుత్వం పల్నాటి ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఏవో మాటలు ఏవేవో కబుర్లు. మౌనంగా వింటున్నారని వరికిపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం పై ఆగని అల్లికలు. గతం సంగతి అట్లుంచితే, లావు కృష్ణదేవరాయలు ఈ దేశానికి ఎంపీగా ఏడేళ్లు పూర్తి చేసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మన రాష్ట్రాన్ని పాలించిన ఐదు సంవత్సరాల కాలంలో అటవీ శాఖ వన్యప్రాణుల విభాగం నుండి అనుమతులు తెచ్చామని చెప్పడానికి ఐదు సంవత్సరాలు గడిపారు.అదేదో నిజమని నమ్మిన పలనాటి ప్రజలు ఆయన గారు పార్టీ మారి మరొక పార్టీలో చేరినప్పటికీ అమాయక పలనాటి పులులు మళ్లీ పల్నాడు జిల్లానుండీ ఎంపీగా ఎన్నిక చేసి పార్లమెంటు స్థానానికి పట్టం కట్టారు.ఇప్పటికి రెండేళ్లు గడిచింది.ఇప్పడు కొత్త మాట కొంగొత్త బాట మొదలుపెట్టారు వరికిపూడిసెల ప్రాజెక్టు



పులిమల రూబెన్

నిర్మించాలంటే ప్రక్క రాష్ట్రం నుంచి అనుమతులు కావాలి దానికి ఒక సంవత్సరం కాలం పడుతుంది అని అంటున్నారు. ఇది రాబోయే ఎలక్షన్లకి అంటే లోకల్ ఎలక్షన్లకు చక్కగా పనిచేస్తుంది. అనుమానమే లేదు. ఎందుకంటే మన పల్నాటి ప్రజలు నమ్మకాన్ని కోరుకునే వాళ్లే గాని నమ్మకద్రోహం చేసే వాళ్ళు కాదు.అది రాజకీయ నాయకులకి కలిసి వచ్చి స్వీట్ కార్న్. అందుకే నేనేమంటానంటే ఎవరు ఎవరిని పిచ్చిగా నమ్మొద్దు మీ అమాయకత్వానికి కూడా కొన్ని హద్దులు నిర్మించుకోవాలి. మీ పిల్లల భవిష్యత్తుని నిర్ధారించే మీ ఓటుని ఎప్పుడు ఎక్కడ ఎలా ఉపయోగించాలో తెలుసుకోలే కపోతే తర్వాత తరాలు మిమ్మల్ని క్షమించవు మీ జీవితాల్ని బజార్లో పడేసుకోవద్దు కచ్చితంగా పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి తప్ప బూజు పట్టిన మాటలతో బురుడి కొట్టించే వాళ్ళని నమ్ముకుంటే చివరికి చిప్పే గతవుతుంది కాబట్టి మిత్రులారా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని ప్రాజెక్టుని సాధించుకునే ప్రయత్నం వైపు నడవాలని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ కోరారు.

## ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు

**కుక్కునూరు 20 ఏప్రిల్ 2026,**
**జన సముద్రం ప్రతినిధి మణికంఠ**

కుకునూరు మండల కేంద్రం లో కూటమి నాయకులు తో కలిసి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుక్కునూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు).పార్టీ కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ములిశెట్టి. నాగు మాట్లాడుతూ "పేదల పాలిట పెన్నిధి, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు.. ఆయన సతీమణి నారా భువనేశ్వరి గారు రూ. 76 లక్షల విరాళం అందించి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం





ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లో అభివృద్ధి లో ఆంధ్ర ప్రదేశ్ అగ్రస్థానంలో నిలవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మాచర్ల గంగరాజు, సీనియర్ నాయకులు పులి శ్రీను, సరిహద్దు సత్యనారాయణ,రమణ రాజు, రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ పిచ్చిక హరిబాబు, నరేంద్రరాజు, పాదం రాము, బాలాజీ, నిమ్మల ప్రసాద్, బయ్యన భాస్కర్ మాచర్ల రమణయ్య, సుర్ల సూర్యం జనసేన మండల అధ్యక్షులు యుగంధర్, ఉపాధ్యక్షులు వెంకన్న బాబు, సీతారామయ్య, జగదీష్,సంజయ్,కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అల్తాఫ్ బాబా.

**కొండపల్లి ,ఏప్రిల్ 20, జనసముద్రం ప్రతినిధి:( జి అశోక్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి రాజధాని విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ సృష్టికర్త కరుణాకటాక్షాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని. ప్రార్థిస్తూ అమరావతి రాజధాని త్వరగా అభివృద్ధి చేసి... మన భారతదేశానికి విజనరీ ఉన్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు... మన దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యాలని మా ప్రార్థన. హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా. నిత్య అన్నదాన నిర్వాహకులు.అల్తాఫ్ బాబా కొండపల్లి మున్సిపాలిటీ ఎన్టీఆర్ జిల్లా



## ముందస్తు అడ్మిషన్ల ఫ్లెక్సీల తొలగింపునకు ఐక్య విద్యార్థి సంఘాల వినతి

**జన సముద్రం న్యూస్,అనంతపురం అర్బన్ ఏప్రిల్ 20**

అనంతపురం పట్టణంలో ముందస్తు అడ్మిషన్ల పేరుతో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఐక్య విద్యార్థి సంఘాలు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించాయి.

ఈ కార్యక్రమంలో PSF, AISP, AIFDS, YSRSU, ST SC BC మైనార్టీ JAC, AISO నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, వీధుల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన అడ్మిషన్ ఫ్లెక్సీలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, విద్యాశాఖ అధికారులకు అవి కనిపించకపోవడం విచారకరం అని విమర్శించారు.

కార్పొరేట్ విద్యాసంస్థలు తప్పుడు వాగ్దానాలతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని, ఇంటింటి ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే, విద్యాశాఖ అధికారులు కేవలం నోటీసులు ఇవ్వడం మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ ప్రకటనలను అరికట్టాలని కోరారు.

ఈ సందర్భంగాPSF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం,AISP రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ,



అనంతపురం కలెక్టర్ కి వినతిపత్రం ఇస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

AIFDS రాష్ట్ర అధ్యక్షులు సిద్ధూ,
YSRSU జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంతY,PSF జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతిభ భారతి, ST SC BC మైనార్టీ జేఏసీ నాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే YSRSU జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, నాయకులు బాబా ఫక్రుద్దీన్, చిన్న, ప్రసాద్, మంజు, విశ్వ తదితరులు హాజరయ్యారు.

## ద్వారకాతిరుమలలో మిన్నంటిన ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు.

## కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు.





**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 20 ద్వారకాతిరుమల.**

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు ద్వారకాతిరుమలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

ఈ సందర్భంగా మాజీ పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీ రమణ కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.

ఈ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని ప్రజలకు, కార్యకర్తలకు స్వీట్లు, పండ్లు, కూల్ డ్రింక్ బాటిళ్లను పంపిణీ చేశారు. సాయంత్రం మొగతడకల శ్రీనివాసరావు ఇంటి వద్ద 400 మందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఊర్ల శ్రీను, బీసీ నాయకులు బొండాడ సత్తిబాబు, జనసేన మండల నాయకులు మొయ్య శివ కుమార్, మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు మహంకాళి గంగాధర రావు , మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తేలు బాబి, బీసీ సెల్ కార్యదర్శి కట్టుంగ రంగనాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## రఘుదేవపురంలో భార్యను గొంతుకోసి చంపిన భర్త అరెస్ట్




**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 20/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ఇటీవల కాలంలో భార్యను చంపిన భర్త కోట నూకరాజు (69) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ ఎస్‌వివిఎస్ మూర్తి బుధవారం పత్రిక సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకరాజు కుమారుడు శ్రీనివాస్ గత నెలలో గుండెపోటుతో మరణించగా, అప్పటి నుండి కుటుంబ బాధ్యతల విషయంలో ఇంట్లో మనస్పర్థలు మొదలు అవ్వగా, ఈ నెల 13న మధ్యాహ్నం 2:15 గంటల సమయంలో, ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో నూకరాజు ఆగ్రహంతో భార్య సుబ్బలక్ష్మిని కత్తితో కోసి హతమార్చాడు. ఈ విషయం గమనించిన కోడలు చంద్రకళ కేకలు వేయడంతో స్థానికులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు.

తీవ్ర గాయాలైన నూకరాజును చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. నూకరాజును అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందని, కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై బి. వినయ ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై డి.ఎస్.పి భార్గవి దాడి

## ఆదోని క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్. 22 లక్షలు స్వాధీనం



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు న్యూస్ ఏప్రిల్ 20**

కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పక్కా సమాచారంతో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను డి.ఎస్.పి భార్గవి ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్లు డీఎస్పీ భార్గవి తెలిపారు..ఎమ్మిగనూరు పట్టణం, ఆదోని, సిరిగుప్ప (కర్ణాటక ),పెద్ద తుంబలంకు చెందిన నలుగురిని డిఎస్పీ భార్గవి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. నిందితులు నలుగురు ఒక ప్రత్యేక ఆన్లైన్ యాప్ ను ఏర్పాటు చేసుకొని ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ల బెట్టింగ్ కు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు..

డీఎస్పీ భార్గవి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం Rs.22,00,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షల రూపాయలు) నగదు మరియు నేరము చేయుటకు ఉపయోగించిన (4) నాలుగు మొబైల్ ఫోన్‌లు సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ భార్గవి తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు డి.ఎస్.పి భార్గవి తెలిపారు.ఇలాంటి చట్ట విరుద్ధమైన క్రికెట్ బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# ఒంగోలు, మార్కాపురం కలెక్టర్ లను కలిసిన పుల్లలచెరువు కేజీబీవీ ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి





**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21:**

పుల్లలచెరువు మండల కేంద్రమైన పుల్లలచెరువు లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి సోమవారం ఒంగోలు, మార్కాపురం కలెక్టర్ పి రాజబాబు, ఎం విజయ సుజాత. ( ఐఏఎస్ )లను మర్యాదపూర్వకంగా కలటం జరిగింది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జిల్లా ఫస్ట్(979) విజేతగా నిలిచిన ముటుకూరు సుజాత ను ఒంగోల్, మార్కాపురం కలెక్టర్లు అభినందించినట్లు ఆమె తెలిపారు

# మొగల్తూరు లో సీ.ఎం. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు





**మొగల్తూరు ఏప్రిల్ 20**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మండల కేంద్రం మొగల్తూరులో 216 జాతీయ రహదారిలో ఎస్సార్ బంక్ వద్ద సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు భారీ కేకును నరసాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఏ.ఎం.సీ. చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మొగల్తూరు మండలం వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కలిదిండి కుమార్ బాబు, మాజీ ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, మొగల్తూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, బొన్నం నాగలక్ష్మి నరసింహారావు, మొగల్తూరు మండల టిడిపి అధ్యక్షుడు గుబ్బల వీర వెంకట నాగరాజు, మొగల్తూరు టౌన్ అధ్యక్షులు బొల్లా చంటి, బోర్డు డైరెక్టర్ డాల్లా రత్నరాజు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి సత్యనారాయణ, కలిదిండి కుమార్‌బాబు,పాలరాంబాబు,ఎన్నాబత్తులనరసింహమూర్తి, మెండు రాజేష్ కుమార్, దేశంశెట్టి శ్రీనివాస్, కౌరు ముత్యాలరావు, దూసనపూడి సత్యనారాయణ, టిడిపి కార్యకర్తలు నాయకులు కూటమి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాల వల్ల మోసపోయిన రైతులని ఆదుకోండి సిపిఐ

**- ఏలూరు జిల్లా కలెక్టర్ గారిని కలిసిన సిపిఐ జిల్లా బృందం మరియు రైతులు**
**- వేలేరుపాడు మండలం కట్కూర్ పంచాయతీ చిగురుమామిడి. నార్లవరం గ్రామాల రైతులు నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నాసిరకం విత్తన కంపెనీ పైన చర్యల తీసుకోండి.**





**వేలేరుపాడు ది 20 ఏప్రిల్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

వేలేరుపాడు మండలం కట్కూర్ పంచాయతీ చిగురుమామిడి, నార్లవరం గ్రామాల రైతాంగం మిరప విత్తనాలు అ జెనెటికీ వారి ఎఫ్ వన్ బిందాస్ 502 రకం విత్తనాలు 27/ ఆగస్టు/2025న జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామం మహేష్ సీడ్స్ దగ్గర కొనుగోలు చేయడం జరిగింది. విత్తనాలు కొన్న సందర్భంలో ఎకరానికి 25 నుంచి 30 క్వింటాలు వరకు దిగుబడి వస్తుందని చెప్పి ఈ విత్తనాలు అమ్మడం జరిగింది. విత్తనాలు కొనుగోలు చేసి 70 ఎకరాలు పైన సాగు చేయటం జరిగింది ఎకరం రెండు ఎకరాలు ఉన్న చిన్న రైతులు 25 మంది పంట సాగు చేసి సుమారు 2 నెల కాలం పాటు పూర్తిగా ఒక ఎకరానికి రూ 2 లక్షలు చొప్పున పెట్టుబడి పెట్టారు. అనంతరం పంట చేతికి వచ్చే సమయానికి చిన్న చిన్న మిరపకాయలు కాయడంతో దిగుబడి రాలేదు. దిగుబడి వచ్చేసరికి ఎకరానికి కేవలం 2,3 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. ఈ విషయంపై మాకు విత్తనాలు సరఫరా చేసిన మహేష్ సీడ్స్ యజమాని ఎనుముల మహేష్ ని ససంప్రదించగా తమకు సరఫరా చేసిన బెంగళూరుకు చెందిన అగ్రిమా జెనెటిక్స్ కంపెనీ వారి పైన ఫిర్యాదు చేసి వారిని రప్పించడం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారులు కంపెనీ వారు కలిసి మిరపచేలు పరిశీలించి విత్తనాల వల్లే ఈ నష్టం జరిగిందని చెప్పి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకుని వెళ్లిన తరువాత బెంగళూరు విత్తన కంపెనీ నుంచిఇప్పటివరకు ఏ రకమైన స్పందన రాలేదు అధికారుల్ని పలుసార్లు సంప్రదించగా వారు కూడా స్పందించలేదు. మహేష్ సీడ్స్ యజమాని ఎనుముల మహేష్ ని కలిసి అడిగినా స్పందించడం లేదు. ఈ సీడ్ కంపెనీ వారిపైన చర్యలు తీసుకుని, పెట్టుబడి పెట్టి పంట దిగుబడి రాక నష్టపోయిన రైతులమైన మాకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము.

కలెక్టర్ గారిని కలిసిన వారిలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య వేలేరుపాడు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము రైతులు ఆకుల రామారావు చంద్రుగొండ నరసింహమూర్తి చంద్రుగొండ నరసింహస్వామి వెక్కిల కిరణ్ కుంజా బొందుదాసిబోయిన వెంకటేశ్వరరావు ముత్తిబోయిన ధర్మయ్య ముత్తి బోయిన ప్రసాద్ చంద్రగోండ శ్రీను చంద్రుగొండ హేమంత్ నరసింహారావు వాదం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి : నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, ఏప్రిల్ 20:**

గత 18సం.లుగా మాచర్ల నియోజకవర్గంలో లేని అభివృద్ధిని 2 సం.ల కాలంలో చేసి చూపించిన నిజమైన నాయకుడు మన మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అని మాజీ జయభారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. మరిన్ని వివరాలు శివారెడ్డి మాటల్లో.. తన స్వగ్రామం అయిన రెంటాల గ్రామంలో 18 సంవత్సరాల కాలంలో బాగా లేని రోడ్లని సీసీ రోడ్లుగా మార్చి అభివృద్ధి చేశారు. రెంటచింతల నుండి రెంటాల గ్రామం కి గతంలో వెళ్ళాలంటే నానా ఇబ్బందులూ పడాల్సిన పరిస్థితి. అలాంటి బాధను తొలగిస్తూ రెంటచింతల నుండి రెంటాల గ్రామానికితారురోడ్డు వేయించిన మనసున్న మారాజు జూలకంటి బ్రహ్మనందరెడ్డి అని, మాచర్ల పట్టణానికి జీవనది అయిన చంద్రవంక లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి పట్టణవాసుల ఇబ్బందిని తీర్చారన్నారు. అలాగే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి స్వగ్రామం అయినా వెల్దుర్తి లో వీధులు లో సిసి రోడ్లు వేయించారు. వెల్దుర్తి మండలం లోని పట్లవీడు, గొట్టిపాళ్ళ, గుండ్లపాడు గ్రామాలలో కూడా సీసీ రోడ్లు వేయించి అభివృద్ధి చేసారు. దుర్గి మండలం లోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు వేయించి, దుర్గి పట్టణాన్ని అభివృద్ధి చేశారు. కారంపూడి మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయించి, కారంపూడి పట్టణాన్ని అభివృద్ధి చేశారు.అలాగే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి గారి తల్లి గారు అయిన జూలకంటి దుర్గాంబ హాయాంలో మాచర్ల టౌన్ ని అభివృద్ధి చేశారు. మండాది నుండి ఎర్రబాలెం కి ఉన్న మెటల్ రోడ్ ని తారు రోడ్డుగా అభివృద్ధి చేసిన ఘనత దుర్గాంబదేనని శివారెడ్డి అన్నారు. జూలకంటి దుర్గాంబ హయాంలో జెర్రి వాగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొన్ని వేల ఎకరాలకు నీరు అందిందని చెప్పారు. అలాగే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి తండ్రి జూలకంటి నాగిరెడ్డి మాచర్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసారు. మొత్తం మీద ఇప్పటి దాక చూసుకుంటే జూలకంటి కుటుంబం ద్వారానే మాచర్ల నియోజకవర్గం కి అభివృద్ధి జరిగిందని నవులూరి శివారెడ్డి తెలిపారు.

# టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు ముళ్ళపూడి బాపిరాజుకు ఘన సన్మానం అభినందించిన ద్వారకాతిరుమల మండల నేతలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 20**
**ద్వారకా తిరుమల ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడిబాపిరాజుకుఅభినందనలువెల్లువెత్తుతున్నాయి. గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలంలోని ఆయన నివాసానికి సోమవారం ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వంగా బాపిరాజును కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దుశ్శాలువతో ఆయనను ఘనంగా సత్కరించారు.



అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, బాపిరాజుకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. హర్షం వ్యక్తం చేసిన నాయకులు పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన ముళ్ళపూడి బాపిరాజుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన అనుభవంపార్టీబలోపేతానికిఎంతోదోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం సుంకవల్లి బ్రహ్మయ్య,సంకురాత్రి రాంబాబు, కూచిపూడిలక్ష్మణరావు,సుంకవల్లిసుబ్రహ్మణ్యం,వాసిరెడ్డి ప్రవీణ్ కుమార్ సుంకవల్లి శ్రావణ్ కుమార్ (బాబి) కొత్తపల్లి సుబ్బారావు మరియు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది 2026 - ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కు అడ్మిషన్ చేయండి ప్రతి విద్యార్థికి 5000 నగదు బహుమతి పొందండి

**- ప్రధానోపాధ్యాయులు- పవిత్ర**
**- పాఠశాల అవసరాల ప్రధాన దాత**
**- పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి**
**- చైర్మన్ :లోకేష్ బాబు**
**- గ్రామ కమిటీ : మడగలం. రాజేష్**
**- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల**

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్**
**ఏప్రిల్ 20 (నియోజకవర్గం ఇంచార్జ్ లోకేష్ బాబు )**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలంపెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డిపల్లి 02-హెచ్ డబ్ల్యు మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడి పిలుస్తోందిప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. నాణ్యమైన విద్య, ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడే మీ పిల్లల అడ్మిషన్లను ఖరారు చేసుకోండి!

**ముఖ్యమైన తేదీలు:**

**అడ్మిషన్ల ప్రక్రియ:**ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 23, 2026 వరకు.

**షెడ్యూల్ విశేషాలు:**

ఏప్రిల్ 18:స్కూల్ ర్యాలీ మరియు అసెంబ్లీ.



ఏప్రిల్ 20-21నివాస ప్రాంతాల్లో సర్వే మరియు గుర్తింపు.

**ఏప్రిల్ 23:**అడ్మిషన్ కార్డుల పంపిణీ.

ఎవరి కోసం ఈ కార్యక్రమం

5 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ పిల్లలు

ప్రైవేట్ స్కూల్స్ నుండి ప్రభుత్వ స్కూల్స్‌లోకి మారాలనుకునే వారు. బడి బయట ఉన్న పిల్లలు మరియు డ్రాపౌట్స్.

ప్రభుత్వపాఠశాలల్లో లభించే అద్భుత ప్రయోజనాలు: ఉచిత విద్య అన్ని స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన.

అత్యున్నత శిక్షణ పొందిన టీచర్ల ద్వారా విద్యాబోధన.

**సంక్షేమ పథకాలు:**

ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనం.

రవాణా: 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉండే వారికి రవాణా సదుపాయం.

లిఆటపాటలు: విశాలమైన ఆటస్థలాలు, యోగా మరియు క్రీడలకు ప్రాధాన్యత.

**మన బడి - మన గర్వం!**

నేడే మీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించండి. మీ బిడ్డను బావి భారత పౌరుడిగా తీర్చిదిద్దండి! మన పాఠశాలలో చేర్పించండి ఒక్కో విద్యార్థికి తల్లిదండ్రులు 5000 తక్షణ నగదు పొందండి దాత జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా ధాత ముందడుగు




**Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram**